


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం , 30 జూలై 2025

పేజీలు 15


# తానా తందానా.. ఛీడీపీఓ!

ఇది తాడిపత్రిలో ఐసిడిఎస్ అధికారిణి తీరు

## పలుచోట్ల ఇంటికి చేరుతున్న అంగన్వాడి సరుకు

ఆ సిడిపిఓ వేధింపులు తాళలేక అప్పట్లోనే ఓ కార్మికురాలు ఆత్మహత్య

పలుచోట్ల అంగన్వాడి సెంటర్ల అద్దెల్లోనూ కిరికిరి



అంగన్వాడి టీచర్, సూపర్వైజర్ చేతిలో ఆ అధికారిణి బంది

ఆ ఇరువురి ఆదేశాల మేరకే ఫీల్డ్ విజిట్ ఆరోపణ...

అనారోగ్య ఉద్యోగులకు సెలవు కావాలంటే వేలల్లో ముడుపులు ఇవ్వాల్సిందేనా?

**వారు తానా అంటే ఆమె తందానా అంటుందట. ఏమి చెప్పినా డూడు బసవన్నలా తల ఊపుతుందట. ఆ ఇద్దరు తెచ్చి ఇచ్చే అక్రమ కాసుల కానుకలను కొంగు ఒడిలో బిగించి మరీ ఇంట్లో దాచుకుంటుందట. చేస్తున్నది తప్పని తెలిసినా ఆమెకున్న ఆ ధనాశా పిశాచిని కట్టిపడేసినట్లుగా బిగించిందట. ఆ ఇద్దరి ఆదేశాల మేరకు ఆ అధికారిణి ఫీల్డ్ విజిట్ చేసిన, ఏ అంగన్వాడి కార్యకర్తకు సెలవు కావాలన్నా రూ.వేలల్లో చెయ్యి తడపాల్సిందేనట. అందుకు సైతం ఆ ఇద్దరే వారధని తెలిసింది.**

అనంతపురం, మేజర్ న్యూస్

ఇదే కాదు అంగన్వాడి సెంటర్ల అద్దెలు ఎక్కువ చూపుతూ ఇచ్చేది తక్కువ ఇస్తూ ప్రతి నెల రూ, లక్షల్లోనే అక్రమ సొమ్ము వెనకేస్తోందని, ఇది సరిపోదని కొందరు అంగన్వాడీ టీచర్లను అవినీతి వైపుకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వం నుండి సెంటర్లకు వచ్చే సరుకును సైతం వారి ఇళ్లల్లో దింపుకునేలా చేస్తుందని తెలిసింది. ఇక అసలు వివరాల్లోకి వెళ్తే... అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం లోని తాడిపత్రిలో ఓ ఐసిడిఎస్ అధికారిణి వారిద్దరి చేతిలో అంటే ఓ అంగన్వాడీ టీచర్, ఓ సూపర్వైజర్ చేతిలో బంది అయినట్లు తెలిసింది.

04

శ్రీ సత్యసాయి జిల్లాలో

# ఎరువుల కొరత లేదు..

## జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఎరువుల కొర త లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు మండ లాల్లో రైతు సేవా కేంద్రాలు, ఎరువుల దుకాణాలలో ఎరువుల సరఫరా పరిస్థితిని జిల్లా అధికారులతో కలిసి సమీక్షించి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూలై నెల ప్రారంభానికి యూరియా స్టాక్ 9508 టన్నులు ఉండగా, ఇప్పటివరకు జిల్లాకు అదనంగా 2880 టన్నుల యూరియా వచ్చిందని, అందులో 6680 టన్నులు విక్రయించగా 3758 టన్నుల యూరియా మిగిలి ఉందన్నారు. ఇందులో 1950 టన్నులు రైతు సేవా కేంద్రాలు, చిల్లర వ్యాపారుల వద్ద 1808 టన్నులు మార్క్‌ఫెడ్ గోదాముల్లో ఉన్నాయన్నారు. డిఎపి ఎరువుల విషయానికొస్తే, ప్రారంభ నిల్వ 1531 టన్నులు కాగా, కొత్తగా 1156 టన్నులు వచ్చి మొత్తం 2687 టన్నుల నిల్వ ఉందని, అందులో 597 టన్నులు విక్రయించగా 2090 టన్నులు నిల్వ ఉన్నాయన్నారు. అదనంగా కాంప్లెక్స్ ఎరువులు 4889 టన్నులుగా జిల్లాలో అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటల సాధారణ విస్తీర్ణం 2,69,000 హెక్టార్లు కాగా, ఇప్పటివరకు 52,000 హెక్టార్లలో సాగు జరిగినట్లు తెలిపారు.

03

అధిక ఫీజుల వసూళ్లలో రప్పా రప్పా..




శ్రీ గీతం విద్యాసంస్థ రూటే సపరేటు..

# అప్పుడలా.. ఇప్పుడిలా..

శ్రీ గీతం విద్యాసంస్థలకు అసలు రెసిడెన్షియల్ అనుమతులే లేవని ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు సుస్పష్టం చేశారు. మరి ఏ విధంగా రూ. 90 వేలు చెల్లించమని విద్యార్థుల తల్లిదండ్రులను డిమాండ్ చేస్తున్నారు. శ్రీ గీతం విద్యా సంస్థ పేరు వెనకే పెద్ద గూడు పుఠాణి ఉంది. ఈ విద్యాసంస్థలో విద్యార్థులకు అందుతున్న వసతులు, బోధన, యాజమాన్యం వ్యవహార శైలి ప్రతిదీ ఆక్షేపణీయమే. ఆ వివరాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి నాయకుల అభిప్రాయాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.



" పదవ తరగతిలో 565 మార్కులు పై బడి సాధించిన విద్యార్థులకు తమ కళాశాలలో నామమాత్రపు ఫీజులు తీసుకుంటాం. ఆ మాటకొస్తే రెసిడెన్షియల్ ఫీజు రూ. 30 వేలు మాత్రమే చెల్లిస్తే చాలు అంటూ అప్పుడు అలా ఊదరగొట్టి.. మెరికల్లాంటి విద్యార్థులను అడ్మిషన్లు చేయించుకున్న శ్రీ గీతం కళాశాల రూ. 90 వేలు ఫీజు చెల్లించాల్సిందే అంటూ ఇప్పుడిలా తల్లిదండ్రుల మెడపై ఫీజుల కత్తి వేలాడదీస్తూ.. రప్పా రప్పా వసూళ్లకు పాల్పడుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

02




# ఆటో ప్రమాదం..

### ఆటో డ్రైవర్ నాగేంద్ర నాయక్‌కు తీవ్ర గాయాలు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్ తాండా నాగేంద్ర నాయక్ మంగళవారం కమ్మూరు గ్రామానికి ఆటోలో వెళ్లి తిరిగి సొంత గ్రామం కూడేరుకు ఆటోలో వస్తుండగా కమ్మూరు గ్రామ సమీపంలోని డొక్కల వంక దగ్గర ఆటో ఫోర్క్ హ్యాండిల్ కట్ కావడంతో ఆటో డ్రైవర్ నాగేంద్ర తలకు ముఖానికి, చేతులకు తీవ్ర గాయాల ఎక్కువ తగలడంతో తీవ్ర ప్రమాదానికి గురయ్యాడు, డ్రైవర్ నాగేంద్రకు భార్య, కుమార్తె కుమారుడు ఉన్నారు, ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని మంచివాడని ప్రమాదానికి గురి కావడంతో కూడేరు వెంకటరెడ్డి కాలనీలో తీవ్ర విషాదం లో బంధువులు కన్నీరు మున్నీరుతో ఆవేదన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న కూడేరు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గురి అయిన నాగేంద్రు నాయక్ ను అనంతపురం ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

### కళాశాలకు ప్రత్యా మ్నాయ రహదారిపై సర్వే : మనోహార్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు స్థానిక జూని యర్ కళాశాల విద్యా ర్థుల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ రహ దారి ఏర్పాటు నిమి త్తం మంగళ వారం జాతీయ రహదారి అధికారులు, తాసిల్దార్ నారాయణ స్వామి తో కలిసి మంగళవారం స్థల పరిశీలన నిర్వహిం చినట్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సుమారు 150 మంది వరకు విద్యా ర్థులు చదువుకుం టున్నారని,ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా కళాశాలలోకి రాకపో కలు కొరకు వినియోగిస్తున్న రహదారిని తొలగిం చాల్సిన పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు ఆందోళన ద్వారా తమ ఆవేదన వ్యక్తం చేశారన్నారు. విద్యార్థుల రాకపోకల నిమిత్తం సత్వరమే ప్రత్యామ్నాయ రహ దారి ఏర్పాటు చర్యలు చేపట్టాలంటే పరిటాల శ్రీరామ్ తెలపడంతో తాసిల్దార్ నారాయణ స్వామి, ఆర్ ఐ భాస్కర్ రెడ్డి, జాతీయ రహదారి కాంట్రాక్టర్ తో కలిసి కళాశాల ఆవరణలో ప్రత్యా మ్నాయ రహదారి ఏర్పాటు నిమిత్తం సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, స్థానిక దొరిగల్లు రహ దారి జంక్షన్ నుండి కళాశాల వరకు నూతన రహదారి ఏర్పాటు నిమిత్తం పరిశీలన చేయడం జరిగిందన్నారు. దీనిపై నివేదిక సిద్ధం చేసి సత్వరమే అందిం చాలని తాసిల్దార్ నారాయణ స్వామి తన సిబ్బందికి ఆదేశించారన్నారు. వందలాది మంది విద్యార్థుల సౌకర్యార్థం యుద్ధ ప్రతిపాదికన స్పందించిన పరిటాల శ్రీరామ్ కు ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘురామరాజు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# పట్ట పగలే అక్రమ ఇసుక దందా

### జెసిబి రెండు ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

ఎన్నిసార్లు అధికారులు అక్రమ ఇసుక తరలించే వాహనాలకు జరిమానా విధించినా మారని వైనం



పరిగి మేజర్ న్యూస్: మండలంలోని శాసనకోట గ్రామం శివారులో మంగళవారం దర్జాగా ఎటువంటి పర్మిషన్ లేకపోయినా అక్రమ ఇసుక తరలిస్తుండగా స్థానికుల సమాచారం మేరకు పరిగి పోలీసులు అక్కడికి చేరుకొని జెసిబి మరో రెండు ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ ఎవరైనా మట్టి ఇసుక అక్రమంగా తరలించినట్లయితే వారిపై చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు అదేవిధంగా జెటసిబి ట్రాక్టర్లను ఎమ్మార్వో కు రెఫర్ చేశామన్నారు.

# సంపన్నులు పేదలకు చేయూత ఇవ్వడమే పీ4 లక్ష్యం

### ఎంపీడీవో రవి ప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామంలో పేదరికంలో ఉన్న నిరాశ్రయులను గుర్తించి వారికి అవసరమైన చేయూత అందించి వారిని సంపన్నులు ఆదుకోవాలన్నదే పీ4 లక్ష్యం అని ఎంపీడీవో రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. మండలంలోని మోపిడి, ఆమిద్యాల గ్రామాల్లో మంగళవారం పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు కనీసం గ్రామంలో 5 నుంచి 10పేద కుటుంబాల కు తోడ్పాటు అందించి ఆదుకోవాలని అన్నారు. ఎంపికైన బంగారు కుటుంబాల పిల్లల చదువు బాధ్యతను తీసుకోవడం, అనారోగ్యంతో ఉన్న కుటుంబాలకు వైద్య సేవలకు తమ చేయూత అందించడం, వారి జీవనోపాధి మెరుగుపరిచేందుకు తోడ్పాటు అందించడంలో సంపన్నులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మోపిడి గ్రామంలో 52 పేద కుటుంబాలను గుర్తించి వారి వివరాలను చదివి వినిపించారు. వీరిలో సాధ్యమై నంత ఎక్కువ మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేస్తామన్నారు. ఆమిద్యాల గ్రామంలో బంగారు కుటుంబాల ఎంపిక చేసేందుకు గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో గుర్తించిన 255 మంది పేద కుటుంబాల నుంచి బంగారు కుటుంబాలను ఎంపిక చేస్తామని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బాల వెంకటేశులు, వంశీ, వీఆర్వోలు లాల్ భాష, ఉల్లిగప్ప, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, సచివాలయ సిబ్బంది డిజిటల్ సహాయకులు అహమ్మద్ సమీర్, సర్వేయర్లు రామ్ రహీం, దినేష్, పశుసంవర్ధక సహాయకులు సలాం, మహిళా సంరక్షణ కార్యదర్శి భారతి, రైతు సేవా కేంద్రం సిబ్బంది హేమ, శ్యామల, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ జనార్దన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అప్పుడలా... ఇప్పుడిలా..

» మొదటి పేజీ తరువాయి

విజయవాడ నుంచి ఫ్యాకల్టీ అని చెప్పిన ఈ విద్యాసంస్థల యాజమాన్యం అసలు ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఏ కరికులం బోధిస్తుందో కూడా అర్థం కావడం లేదు. ఒక్క కెమిస్ట్రీ మినహా మిగిలిన తరగతులు పెద్దగా జరగడంలేదని విద్యార్థులు వాపోతున్నారు. రెసిడెన్సి విద్యార్థులతో 90 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ గీతం విద్యాసంస్థలు ఆ స్థాయిలో విద్యార్థులకు వసతులు కల్పించడం లేదన్నది నిష్ఠూర సత్యం. ఇప్పటికే పలువు రు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ యాజమాన్యం తీరు పట్ల పెదవిరు స్తున్నారు. వసతుల సంగతి దేవుడెరుగు.. సరైన ఫ్యాకల్టీ లేని కారణంగా తమ భవిష్యత్తు ఏమవుతుందో అన్న ఆందోళనతో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు కంగారు పడుతున్నారు. కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు త్వరగానే మేలుకొని ఫీజులు టీసీలు వెనక్కు ఇవ్వాలని కోరితే కళాశాల యాజమాన్యం అడ్డం తిరిగినట్లు తెలిసింది. ఆర్ ఐ ఓ కార్యాలయ అధికారులు స్పందించి అడ్మిషన్ల సమయంలో ఒకలా చెప్పి ఇప్పుడు ఇంకోలా వ్యవహరిస్తున్న శ్రీ గీతం కళాశాల పై చర్యలు తీసుకొని విద్యార్థులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలలో అవగాహన సదస్సులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆయా సబ్ డివిజన్ శక్తి బృందాలు పాల్గొని వివిధ అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం గంజాయి, తదితర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని... ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని... మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే జరిమానా విధించడం జరుగుతుందని మరియు ఎవరైనా మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు ఆ తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు/మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు శక్తి యాప్ ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని తద్వారా పోలీసుల తక్షణ సహాయం అందుతుందని తెలియజేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా OTPలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, అపరిచుతుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించవద్దు.మీ వ్యక్తిగత వివరాలు సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవద్దు.వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.ఎవరైన సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి గాని www.cybercrime.gov.inలో 24 గంటల లోపల ఫిర్యాదు చేయండి. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.

# భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను జయప్రదం చేయండి...

### బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ పోగుల నాగేంద్రబాబు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన రథసారథిగా నియమితులైన పివిఎన్ మాధవ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం అనంత జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారు. ఈ పర్యటనలో భారతీ య జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అనంతపురం బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ పోగుల నాగేంద్రబాబు కోరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి మాధవ్ పర్యటన ద్వారా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఉందని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పునరంకితమవుతా మన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఈ చైతన్య యాత్ర మార్గదర్శకం అవుతుందని డాక్టర్ నాగేంద్ర బాబు అన్నారు.

# కళాశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై జనార్దన్ నాయుడు సైబర్ నేరాలు, మహిళల సంరక్షణ, డ్రగ్స్ ,మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై ఎస్సై చైతన్యం చేశారు. విద్యార్థులు హ్యాండ్ రైడ్ ఫోన్లకు ఆకర్షితులై, ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని తెలిపారు. మొబైల్ ఫోన్లో అనేక రకమైన యాప్లను డౌన్లోడ్ చేయడం వల్ల మనకు సంబంధించిన పూర్తి డేటా సైబర్ నేరగాళ్లకు చిక్కుతుందని ఈ విషయంపై జాగ్రత్త వహించాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ఎడల వెంటనే పోలీస్ వారికి సమాచారం తెలియచేయాలని కోరారు. శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు

# యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

## మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేరుశనగలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కౌలు రైతు తిప్పయ్య సాగుచేసిన కంది పంటను, మరో రైతు పూజారి నాగప్ప సాగుచేసిన వేరుశనగ పంటను ఏవో రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేరుశనగలో చీడపీడల నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రస్తుతం యూరియా డిఏపి కొరత ఉన్నందున, నానో టెక్నాలజీ ద్వారా ఉత్పత్తి చేసిన యూరియా, డిఏపి ఫర్టిలైజర్స్ వాడుకుంటే లాభదాయకంగా ఉంటుందని అవగాహన కల్పించారు. నానో యూరియా నానో టెక్నాలజీ తో తయారుచేసిన యూరియా ఇందులో 46 శాతం నత్రజని ఉంటుందని, 500 ఎమ్.ఎల్ నానో యూరియా 45 కేజీల యూరియా బస్తాతో సమానమని



సూచించారు. 5 గ్రాములు 1 లీటర్ నీటికి కలిపి ఆకుల పైన పిచికారి చేయాలని తెలిపారు. 20 గ్రాములు 1లీటర్ నీటికి కలిపి భూమి మీద స్ప్రే చేయాలని చెప్పారు. పంటల బీమా చెల్లించేందుకు గడువు ఈ నెల 31వ తేదీ వరకు ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, ఎంపీఈఓ రామ్మూర్తి, గ్రామ రైతులు నెట్టెం రామ్మోహన్, సిసింద్ర, పాండురంగ, నరేంద్ర, ఎన్ రాజబాబు, శ్రీనివాసులు, సుదర్శన్, నర్రా వెంకటేష్, క్రాంతి, ఎం మురళి, రామప్ప, ఎస్. ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ గ్రాడ్యుయేషన్ గిరిజన విద్యార్థినులకు జర్మన్ భాషపై ఉచిత శిక్షణ

## జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ఎం.శ్రీనివాసరావు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ ట్రైకార్ ఆదేశాల మేరకు స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో బిఎస్సీ నర్సింగ్ గ్రాడ్యుయేట్ చదివిన విద్యార్థినిలకు జర్మన్ బాషపై ఉచిత శిక్షణ కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 75 మంది గిరిజన విద్యార్థినిలను ఎంపిక చేస్తారని, ఎంపికైన విద్యార్థినిలను రాష్ట్రంలో మూడు కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తిరుపతిలోని బైరాగిపట్టెడ ప్రభుత్వ ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహంలోనూ, విశాఖపట్నం జిల్లా పరదేశిపాళెం, డ్రైవర్స్ కాలనీలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కాలేజి బాలికల వసతి గృహం, గుంటూరు జిల్లాలోని బిఆర్ స్టేడియం దగ్గర ఉన్న ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ ధరఖాస్తు చేసుకునే గిరిజన విద్యార్థినిలకు వయస్సు 35 సంవత్సరాలు మించరాదని, గిరిజన కులంకు చెందిన స్త్రీ విద్యార్థినిలకు మాత్రమే అర్హులని, బిఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం నర్సింగ్ పూర్తి చేసుకుని రెండు లేదా, మూడు సంవత్సరాల క్లినికల్ అనుభవం కలిగి ఉండాలని, ప్రస్తుతం నర్సింగ్ చేస్తున్న గిరిజన విద్యార్థినిలు కూడా అర్హులన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా ఏపి నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, 8-10 నెలలు జర్మన్ బాష నెర్చుకోవాలనే కోరిక, బి2 లెవల్ జర్మన్ బాష నెర్చుకోడం జరుగుతుందన్నారు. జిల్లాలోని జర్మన్ బాష ను నెర్చుకోవడానికి ఆసక్తి కలిగిన విద్యార్థినిలు https://naipunyam.ap.go.inలో రిజిస్ట్రర్ చేసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

# పామిడికి చేరుకున్న సత్యసాయి ప్రేమప్రవాహిని రథం



**పామిడి, జూలై 29 మేజర్ న్యూస్ :** సత్యసాయి బాబా ప్రేమ ప్రవాహిని రథం మంగళవారం సాయంత్రం పామిడికి చేరుకుంది. సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా గుంతకల్లు నుంచి పామి డికి ఈ రథం చేరగానే సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మహిళలు కళశాలు చేతపట్టుకొని సాయి నామ స్మరణ, భక్తి గీతాలాపనలతో నగరోత్సవం నిర్వహిం చారు. ఆ సమితి అధ్యక్షులు కే విశ్వనాథ్ ఇంటి ఆవరణంలో కళశపూజ, అర్చన, భజన అనంతరం మహా మంగళహారతి గావించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ కొనసాగుతుందని రథం ఇన్చార్జి రామచంద్రమూర్తి వెల్లడించారు. రథం వద్ద స్వామి వారి ఫోటోలు, విభూది భక్తులకు పంపిణీ చేశారు.

# దేవరపల్లిలో ప్రత్యేక పూజలు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళ వారం వర్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విరాటపర్వం పుస్తకం చదివి బొడ్రాయికి 101 బిందెల నీళ్లు పోశారు. ఇలా చేస్తే వర్షం కురుస్తుం దని ప్రజలు విశ్వసిస్తారు. అందులో భాగంగానే విరాటపర్వం పుస్తకం చదివి నీళ్లు పోసినట్లు గ్రామస్తులు తెలిపారు.

### శ్రీ సత్యసాయి జిల్లాలో

# ఎరువుల కొరత లేదు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో వేరుసెనగ, మొక్కజొన్న, కంది, ఆముదం వంటి పంటల సాగుకు అనుకూలంగా వాతావరణం మారుతున్న నేపథ్యంలో రైతులు సాగు చేపట్టవచ్చని ఆయన సూచించారు. పంటల సాగు నమోదు అయిన మండలాలకు యూరియా సహా ఇతర ఎరువుల సరఫరా జరుగు తుందన్నారు. రైతులు ఎరువుల కొరత గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.



# బదిలీపై వెళ్లిన గ్రామ సచివాలయ ఉద్యోగులకు సన్మాన సభ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామ సచివాలయ పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగస్తులకు మంగళవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, శ్రీనాథ్, తిప్పయ్య, శ్రీరామ్, రాము, శ్రీనివాసులు, నాగరాజు, భీమలింగ పాల్గొని బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగస్తులు దస్తగిరి డిజిటల్ అసిస్టెంట్, నీలకంఠ సర్వేయర్, అర్చన అగ్రికల్చర్, విమల హౌసింగ్, కోమలి మహిళా పోలీస్ లకు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వారి పరిధిలోని సమస్యలను తీరుస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని, ఇలాగే మీరు బదులైన చోటు కూడా ప్రజల సమస్యలు తీరుస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు.

# గ్రామ సచివాలయంను తనిఖీ చేసిన ఎంపీపీ, టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి సచివాలయ కార్యాలయంను మంగళవారం ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కన్వీనర్ మల్లికార్జున తనిఖీ చేశారు. గుండ్లపల్లి సచివాలయంలోని ఉద్యోగస్తుల హాజరు పట్టికను, వారు దినచర్య మూమెంట్స్ లను పరిశీలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బదిలీపై వచ్చిన కొత్త ఉద్యోగస్తులు సక్రమంగా విధులు నిర్వహిస్తూ వచ్చిన గ్రామ ప్రజల సమస్యలు విని, వారి సమస్యలు తీర్చాలని, సమయపాలన పాటించాలని, సమయపాలన పాటించని ఉద్యోగస్తులపై అధికారులకు తెలిపి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ కాలవ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. సుపరిపాలనలో భాగంగా మంగళవారం హీరేహాళ్ మండలంలోని మల్పనగుడి, ఓబులాపురం గ్రామాలలో సుపరిపాలనలో పాల్గొన్నారు.. ఇంటింటా తిరుగుతూ లబ్ధిదారులకు సంక్షేమ బ్యాలెట్లు పత్రాలను అందించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు అండగా నిలిచిన ప్రభుత్వం కూటమి సర్కారని ఆయన వ్యాఖ్యానించారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మురడి తలారి గంగాధర్, తెదేపా సీనియర్ నాయకులు కల్యం తిప్పే స్వామి, మా కాశి వెంకటేశులు, దొడగట్ట రామాంజనేయులు, బీరుగూడా తిప్పేస్వామి, మల్పనగుడి నాయకులు సర్పంచ్ రుద్రేశ్, తిమ్మప్ప, కృష్ణమూర్తి, ఉమేష్, దుర్గన్న, గంటా వెంకటేష్‌లు, వన్నూరు స్వామి, ఓబులాపురం తాయప్ప, పాల్గొన్నారు.

# 31వ తేదీన అనంతపురం నలందా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని నలంద డిగ్రీ కళాశాలలో జూలై 31వ తేదీన ఏపీ ఎస్ ఎస్ డి సి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పివి.ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 13 ప్రముఖ కంపెనీలు పాల్గొనబోతున్నాయని, ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాబ్ మేళాకి సంభందించిన వివరాలకు 8317520929 నెంబర్ సంప్రదించాలని తెలిపారు.

# బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో వేలం పాట



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం వివిధ నేరముల్లో స్వాదీనం చేసుకున్న 4(నాలుగు) ఫోర్ వీలర్ వెహికల్ లు మరియు 4(నాలుగు ) ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం ను ఎక్సైజ్ సూపర్డెంట్ రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జయనాథ్ రెడ్డి, ఎస్సై శివ, ఏఎస్ఐ రాందాస్ పాల్గొని వేలం పాట నిర్వహించారు. నాలుగు కార్లకు గాను రూ.74000 ప్లస్ జిఎస్టి రూ.13320లు మొత్తం రూ.87320లు, నాలుగు ద్విచక్ర వాహనాలకు రూ.18500 ప్లస్ జిఎస్టి రూ.3330లు మొత్తం రూ.21830లు మొత్తం రూ.109150లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

# ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ, తహసిల్దార్, టిడిపి నాయకులు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలను, మరియు కొత్తగా చేరుబోయే తహసిల్దార్ కార్యాలయంను, మంగళవారం ఎంపీపీ పెద్దన్న, తహసిల్దార్ బి. అనిల్ కుమార్ టిడిపి జిల్లా కన్వీనర్ మల్లికార్జున తనిఖీ చేశారు. బెలుగుప్ప గ్రామంలో పాత తహసిల్దార్ కార్యాలయం మరమ్మతులు ఉండడంతో పాత ప్రభుత్వ వైద్యశాలలో మరమ్మతులు చేసి మరమ్మత్తులు చేసిన కొత్త తహసిల్దార్ కార్యాలయమును, ఆలాగే ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అలాగే విద్యార్థులని మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉందా లేదని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనము వడ్డించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో మరమ్మతులు చేసిన గదులను పరిశీలించారు. త్వరలోనే ఇక్కడికి కార్యాలయం మార్పు కావాల్సిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రాథమిక ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకరాలపై ఉక్కు పాదం మోపుతున్న ఎస్సై

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు లోని నేసే కాలనీ సమీపంలో మట్కా రాస్తున్న రాము అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 11,150/- నగదు మరియు మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా మట్కా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించించేదే లేదు అని ఆయన తెలిపారు.

## ఎంపీఆర్ జలాశయానికి ఉరకలేస్తున్న తుంగభద్ర జలాలు

### పరుగులు తీస్తున్న 650క్యూసెక్కుల జలాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తుంగభద్ర ఎగువ కాలువ నుంచి మోపిడి గ్రామం హెచ్ ఎల్ సి ప్రధాన కాలువ మీదుగా ఎమ్పీఆర్ జలాశయానికి తుంగభద్ర జలాలు పరుగులు తీస్తున్నాయి. మోపిడి వద్ద హెచ్ ఎల్ సి ప్రధాన కాలువ నుంచి ఎమ్పీఆర్ జలాశయానికి 650 క్యూసెక్కుల నీటిని మళ్ళిస్తున్నట్లు మంగళవారం హెచ్.ఎల్.సి అధికారులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ దఫా ముందస్తుగా జిల్లాలోకి తుంగభద్ర జలాలు ప్రవేశించడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో 1250 క్యూసెక్కుల మేర ప్రవాహం కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అక్కడి నుంచి నేరుగా కనేకల్లు చెరువుకు చేరుతున్నాయి. చెరువు నుంచి దిగువున ప్రధాన కాలువ ద్వారా ఎమ్పీఆర్ జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోంది. టీబీ డ్యాం వద్ద ఇదే నెల 17న హెచ్ ఎల్ సి వాటా కింద నీటిని విడుదల చేశారు. మరో ఒకటి రెండు రోజుల్లో నీటి ప్రవాహాన్ని మరింత పెంచేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తీవ్రమైన వర్షాభావం నెలకొందని, తుంగభద్ర జలాలు ముందస్తుగా జిల్లాకు చేరడంతో తాగునీటి అవసరాలతో పాటు పంటల సాగుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నదాతలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పరిశీలన

### మండల విద్యాశాఖ అధికారి సాయి కృష్ణ



**కూడేరు మేజర్ న్యూస్ :** కూ డేరు మండలం మరుట్ల రెండవ కాలనీ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి సాయి కృష్ణ పాఠశాలను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలో ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెంచాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో మన పాఠశాలలో ఉన్నత స్థానంలో ఉంచాలని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధనంజయ పాఠశాల సిబ్బంది మరియు సిఆర్పి లు పాల్గొన్నారు.

## నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీఎన్ మాధవ్ జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పీఎన్ మాధవ్ తొలిసారిగా నేడు అనంతపురము జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివరావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆయన బీజేపీ సీనియర్ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి , చిరంజీవి రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి , రత్నమయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేంద్రలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన వివరాలను మీడియాకు వెల్లడించారు. కేంద్రంలో ప్రధాని మోదీ నేతృత్వంలో 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్రంలోనూ, జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షుల మాధవ్ సారధ్యం పేరుతో పర్యటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు అనంత నగరానికి చేరుకుంటారని, సాయంత్రం 8 గంటలకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని రాజేష్ తెలిపారు. బుధవారం 6.30 గంటల నుండి 7.30 గంటలకు వరకు వివిధ శాఖ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఉదయం 8.00 గంటలకు నుంచి 9.00 గంటల వరకు చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. తర్వాత ఉదయం 10 గంటలకు అనంతపురం జిల్లా వాసి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుని యర్ర మల్ల కొండప్ప విగ్రహానికి పిఎన్ మాధవ్ పూలమాల వేసి నివాళులర్పిస్తారన్నారు. ఉదయం 10.30 గంటలకు స్థానిక కృష్ణ కళామందిరం నుంచి లలితా కళా పరిషత్ వరకు జరిగే జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల ప్రదర్శన ర్యాలీ శోభ యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం లలితా కళా పరిషత్ ఫంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. తర్వాత సాయంత్రం నాలుగు గంటలకి పత్రిక విలేకరులతో రాష్ట్ర అధ్యక్షుల చిట్ చాట్ ఉంటుందని, సాయంకాలం 6.00 గంటలకు అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్లో మేధావుల సదస్సు కార్యక్రమం పాల్గొంటారని, రాత్రి 8 గంటలకు భోజనం తదనంతరం సత్యసాయి జిల్లాకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తరలివెళ్లతారని తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ బిజెపిలో పార్టీ సిద్దాంతాలకు అనుగుణంగా కార్యకర్త స్థాయి నుంచి అందించిన సేవలకు గుర్తింపుగా పీఎన్ మాదవ్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం శుభపరిణామమన్నారు. జిల్లాల్లో పార్టీ పటిష్టత, నెలకొన్న పరిస్థితులు, సమస్యలను తెలుసుకోవడానికే రాష్ట్ర అధ్యక్షుల పర్యటన కొనసాగుతుందని తెలిపారు. ఈ పర్యటనను బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## తానా తందానా..ఛీడీపిఓ!!

▸▸ మొదటి పేజీ తరువాయి




ఆ అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ ఆదేశాల మేరకే ఫీల్డ్ విజిట్, అంగన్వాడి సెంటర్ల బాడిగలు ఎక్కువ నమోదు చేసి వారికి తక్కువ చెల్లించడం, ఆరోగ్యం సరిగా లేక ఓ మూడు, నాలుగు నెలలు ఎవరికైనా అంగన్వాడి కార్మికులకు సెలవు కావాలంటే పెద్ద మొత్తంలో చేయి తడపాల్సిందేనట, ఇది చాలా అన్నట్లుగా ఆ సెలవు దినాల్లో కూడా వారికి జీతాలు చేసి ఆ జీవితంలో సగానికి పైగా ఈమె వేస్తుందని తెలిసింది. మరి కొన్ని సెంటర్లలో టీచర్లకే తెలియకుండా ఆయాలకు సెలవులు ఇవ్వడం, కొన్ని అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వం నుండి వచ్చే స్టాకును తరలించకుండా వారి ఇళ్లకు తరలించేలా ఆదేశాలు జారీ చేసి అందులోను చేతివాటం, ఆయా నుండి వర్కర్ కు ప్రమోషన్ ఇస్తే ఈ సిడిపిఓ కార్యాలయంలో తీసుకొనట్లు నటిస్తూ ఆ సూపర్వైజర్ ద్వారా ఆ మొత్తాలను ఇంటికి తెప్పించుకుంటుందని తెలిసింది. ఆ అధికారిణి అక్రమ పర్సెంటేజీలా విషయానికి ఎవరైనా అంగన్వాడి ఆయా కార్యకర్తలు అడ్డంగా ప్రశ్నిస్తే మామూలుగా ఉండదట , అట్లు ప్రశ్నించిన వారిపై తనదైన రీతిలో చర్యలకు ఉపక్రమిస్తుందని తెలిసింది.

**ఉన్నతంగా విచారిస్తే అంతే సంగతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం తాడిపత్రికి అవినీతి అక్రమాలకు సంబంధించి ఉన్నతంగా ఉన్నత అధికారులు కాసింత లోతుగా విచారణ జరిపిన కుప్పలు తెప్పలుగా అక్రమాలు వెలుగుచూసే అవకాశం కూడా ఉందని అదే శాఖ ఉద్యోగులు పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కూడా ఆ శాఖ పై వస్తున్న అవినీతి ఆరోపలపై కాసింత పరిశీలన చేస్తారని మేజర్ న్యూస్ కోరుతుంది.

ఈ సిడిపిఓ కళ్యాణదుర్గంలో పనిచేసే సమయంలోనే ఓ కార్మికురాలు ఆ అధికారిణి వేధింపులకు తాళలేక బలవాన్మరణానికి కూడా పాల్పడిందని సమాచారం. ఈ సంఘటనపై అప్పట్లోనే ఆమెపై కేసు కూడా నమోదు అయిందని తెలుస్తోంది. ఆ సిడిపిఓ అంగన్వాడి సెంటర్లను ఎప్పుడు విజిట్ చేసిన , ఏ అంగన్వాడి సెంటర్ అయితే విజిట్ చేస్తుందో ఆ అంగన్వాడి కార్యకర్తలు అక్కడి మున్సిపాలిటీ అంగన్వాడి టీచర్ కు రోజుకు( విజిట్ చేసిన ప్రతిసారి ) 500 చొప్పున కప్పం కట్టాల్సిందేనని, అలా సేకరించిన మొత్తాన్నిం టినీ నేరుగా ఆ సిడిపివో ఇంటికే మోస్తున్నారని సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే ఆ సిడిపిఓ చేస్తున్న దారుణాలు చాలా ఉన్నాయి, వారిద్దరి ద్వారా ఆ ప్రాంతంలో ఏమేమి చేసింది అన్నది స్పష్టంగా మరో కథనంలో మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.

## పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

### 01 తేదీన పెన్షన్ల పంపిణీ కోసం సన్నద్ధం కావాలి.

### వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 కార్యక్రమం, పెన్షన్ల పంపిణీ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 18 వేలకుపైగా బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. డిపిఓ, జిల్లా పరిషత్, డిఆర్డిఏ, మైన్స్, పరిశ్రమలు, లీగల్ మెట్రాలజీ, కాలేజీ ఎడ్యుకేషన్, ఫుడ్ ఇన్స్పెక్టర్, కమర్షియల్ టాక్స్, రెవెన్యూ, డ్రగ్స్, మెప్మా, తదితర శాఖల పరిధిలో స్టేక్ హోల్డర్లకు అవగాహన కల్పించి మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకుని మార్గదర్శుల గుర్తింపులో వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆగస్టు 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం ఒకరోజు ముందుగానే బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. సచివాలయ ఉద్యోగుల బదిలీలు అయిన నేపథ్యంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి పెట్టి ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

## ప్రయాణీకులకు మెరుగైన సేవలు

# అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**





శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, ప్రయాణికులకు ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్లు, సైకిల్ స్టాండ్, మరుగుదొడ్ల నిర్వహణను తదితర ప్రాంతాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ..బస్టాండ్‌ను మరింత శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించి, సంబంధిత అధికారులకు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు సమృద్ధిగా ప్రతిరోజు అందుబాటులో ఉంచుతున్నారా ?, బస్సులు రాక, పోకలు తెలిపే షెడ్యూలు, నిర్ణీత సమయానికి బస్సులు వస్తున్నాయా ? మరు గుదొడ్లు పరిశుభ్రంగా ఉంటున్నాయా ?..అని ప్రయాణికులను కలెక్టర్ ఆరా తీయగా ..వారు అంతా బాగుంది సర్ అని బదులిచ్చారు. వృద్ధులు, మహిళ లు, శారీరకంగా వైకల్యం ఉన్నవారికి ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ డిపో ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల మైలేజ్ విషయాన్ని ఆరా తీశారు. డిపో మెరుగైన నిర్వహణకై కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ వరం ఆర్డీవో మహేష్, తహశీల్దార్ సురేష్ బాబు, డిపో ఇంచార్జి సికిందర్, సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎంల గోడౌన్లను

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్ మంగళవారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, తహశీల్దార్ సురేష్ బాబు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన టిడిపి నుండి సి.ఫక్రుద్దీన్, బిజెపి సాకే ఓబులేసు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఎంఆర్ కరీం, జే ఎస్ పి జి.శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

# పుట్టపర్తికి రాక..

### 31న పలు కార్యక్రమాలలో పాల్గొననున్న మాధవ్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివీఎన్ మాధవ్ బుధవారం పుట్టపర్తికి రానున్నట్టు జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో రాష్ట్ర అధ్యక్షుడితో పాటు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు. 30 వ తేదీ రాత్రి 10 గంటలకు అనంతపురం నుంచి పుట్టపర్తికి చేరుకుంటారన్నారు. 31వ తేదీ ఉదయం ఆరున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు చైతన్య ఇంటర్నేషనల్ హోటల్ ప్రాంగణంలో యోగ కార్యక్రమంలో పాల్గొంటారని, ఏడున్నర గంటల నుంచి 8:30 గంటల వరకు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. 10 నుంచి 11 గంటల వరకు పట్టణంలో జరిగే శోభా యాత్ర కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం 11 గంటల నుంచి రెండు గంటల వరకు బిజెపి నాయకులు కార్యకర్తలతో జరిగే విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారన్నారు. మధ్యా హ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు మీడియా సమావేశం నిర్వహిస్తారని, నాలుగు గంటల తర్వాత గోరంట్ల మండలంలోని కల్లితండ గ్రామంలో వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు. ఐదున్నర గంటల నుంచి 6:15 వరకు పుట్టపర్తి పట్టణంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత దళవాయి చలపతికి సత్కార కార్యక్రమం జరుగుతుందన్నారు. రాత్రి 8 గంటలకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు స్వగృహంలో భోజనంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు.

## చరిత్ర నిపుణుల కమిటీలో సభ్యుడిగా డాక్టర్ వి రాజ్ మహమ్మద్.



బుక్కపట్నం మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉన్నత విద్య అనంతరం విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలన్న ఆశయంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రారంభించిన నూతన విద్యా విధానం 2021 మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుట ప్రారంభించింది. దీనిలో భాగంగా వివిధ శాఖలకు నిపుణులు కమిటీలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో నూతన పాఠ్య ప్రణాళికలను ఏర్పాటు చేస్తూ ఉంది. అందులో భాగంగా శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల , బుక్కపట్నం, చరిత్ర శాఖాధిపతి డాక్టర్ వి రాజ్ మహమ్మద్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా అవకాశం దక్కించు కున్నారు. ఈనెల 25 వ తారీకు నుంచి 27 తేదీ వ తారీకు వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాశాఖ చైర్మన్ మధు మూర్తి పర్యవేక్షణలో డిగ్రీ మూడు సంవత్సరముల మేజర్ మరియు మైనర్ సబ్జెక్టుల సంబంధించి పాఠ్య ప్రణాళికను తయారు చేయడం ప్రారంభించారు. నూతన పాఠ్య ప్రణాళికలో ఒక వైపు ఆంధ్రప్రదేశ్ ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక చరిత్రలతో పాటు భారతదేశ చరిత్రను కూడా సంపూర్ణంగా ఇందులో చేర్చడం జరిగిందని వారు తెలిపారు. దానితోపాటు డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే పర్యాటక రంగం, పర్యాటక గైడెన్స్, మ్యూజియం, జర్నలిజం లాంటి కోర్సులను కూడా ఈ పాఠ్య ప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బహుళ అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వి రాజ్ మహమ్మద్ కి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మక్బుల్ హుస్సేన్, అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందనలు తెలియజేశారు.

## సకాలంలో విద్యుత్ బిల్లు చెల్లించండి



పరిగి మేజర్ న్యూస్: విద్యుత్ బిల్లులను గడువు తేదీలోగా అపరాధం రుసుంలేకుండా చెల్లించాలని పరిగి మండలం ఏపీ ఎస్పీడీసీఎల్ ఏఈ సంజీవప్ప కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే వినియోగదారుల మొబైల్ నంబర్లకు విద్యుత్ బిల్లులు పంపించామని పేర్కొన్నారు. బిల్లు కలెక్షన్స్ సెంటర్ వచ్చి బిల్లు కట్టి రసీదు పొందాలని స్మార్ట్ఫోన్లోని ఇతర పేమెంట్ యాప్ల ద్వారా చెల్లించొచ్చని స్పష్టం చేశారు, కేవలం రెండు రోజులు మాత్రమే అవకాశం ఉంది అగ్రికల్చర్ కస్టమర్ సర్వీస్ ఛార్జెస్ 30 రూపాయలు నెలకు కట్టి రసీదు పొందాలన్నారు.ఏ సమస్య లేకుండా రైతులు, కన్స్యూమర్స్ సమస్య అనేది లేకుండా వారికి పరిష్కారం చేయడానికి ప్రణాళిక వేసుకొని తాము ముందుకు వెళ్తున్నామని, కరెంటు పోయిన వెంటనే ఏదైనా సమస్య ఉంటే పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఫోన్ చేస్తే ఆ సమస్యనుఏ ఏరియాలో వున్న తమ సిబ్బందికి తెలియజేసి ఆ విద్యుత్ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కూడా ఫాలోఅప్చేయడం జరుగుతుందన్నారు.

# ప్రతి హామీని నెరవేరుస్తాం

### సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని పుట్టపర్తి ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండ లంలోని అల్లాపల్లి పంచాయతీ లోని సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉగ్గిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిం చిన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిం చారు. పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాల న లో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా నిలిచిపో యిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి సంక్షేమ పథ కాలు రెండు సమభా గాలుగా కొనసాగుతున్నాయని వెల్లడిం చారు. ప్రజలకు గ్రామ స్థాయిలో అవసరమ య్యే మౌలిక వసతుల కల్పనకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇచ్చి వాటి అమలుకు ప్రత్యేక దృష్టి సారిం చారని అన్నారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలు అందని అర్హులను ఇంటింటి కార్యక్రమం లో గుర్తించి వారికి ఎందుకు ఆ పథకాలు అందలేదో సమస్యను వారికే నేరుగా వెల్లడి స్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో 90 శాతం ప్రజలకు నెరవేర్చమని మిగిలిన ఒకటి రెండు హామీలను దశలవా రీగా అమలు చేస్తా మని తెలిపారు. అనంతరం ఇంటింటి కార్యక్రమానికి వెళ్లి ప్రజలతో క్షేత్రస్థాయిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్ధాంతరంగా ఆగిపో యిన అంగన్వాడి సెంటర్ ను నిర్మిం చాలని , ఉగ్గిరెడ్డిపల్లికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని,మంచి నీటి శుద్ధి కేంద్రం ,వాటర్ ట్యాంక్ కావాలని , గ్రామంలో చాలా రోజుల నుంచి మానసికంగా బుద్ధిమాంద్యంతో బాధపడు తున్న రమేష్ కు పైన వైద్య సేవలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అక్కడే రాగి చేనులో కూలీలతో కలసి కొడవలితో రాగి పంటను కోశారు. కూలీలతో సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఇలాంటి పౌష్టికాహారమైన రాగి తో చేసిన జావా, రాగి ముద్ద ఆహారాన్ని పిల్లలకు పెడితే ఎంతో చాలా మంచిదని వెల్లడించారు. కార్యక్రమంలోమాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, టీడీపీ మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, జెరిపీటీ అంజినప్ప, నిజాంఖాన్ , మల్లాపల్లి ఓబులరెడ్డి , గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, జీవి ఆదినారాయణ రామ లక్ష్మి , మండల తెలుగుమహిళా అధ్య క్షురాలు సుభాషిని, కృష్ణమూర్తి ,హనుమంతరెడ్డి, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లి రెడ్డి, సోమ లింగారెడ్డి, ఆదినారాయణ, రాజేందర్ రెడ్డి, సుధాకర్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : మండలవ్యాప్తంగా గరుడ పంచమి, నాగులచవితిని పురస్కరించుకొని మంగళవారం మహి ళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగల కట్ట, పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించి తమ మొక్కలు తీర్చుకున్నారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలలో శ్రావణమాసం మొదటి మంగళవారం ఎంతో ప్రశస్తమైనదని,మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని నాగుల చవితి కలసి రావడం మరిం త ప్రాముఖ్యతను పొందిందని స్థానిక శ్రీ గణేశ హరిహర దేవాలయ పూజారి రఘునాథ్ శాస్త్రి తెలిపారు. ఈ రోజున మహిళలు తమ సుమంగళి తనం కోసం మంగళ గౌరీ వ్రతం ఆచరిస్తారన్నారు. శ్రావణ మాస మంగళవారం నాడు మహిళలు తమ సుమంగళీతనం కోసం మంగళ గౌరీ వ్రతం ఆచరిస్తారని, ఇతిబాధల తొలగ డానికి ప్రసన్న ఆంజనే య స్వామికి ఆకు పూజలు నిర్వహిస్తా రని, వివాహమైన వారు, వివాహం కాని అమ్మాయిలు కలిసి సవతి పోరు లేకుండా, ఉండాలని గరుడ పంచమి వ్రతం నిర్వహిస్తారని తెలిపారు. ఆంజనేయ స్వామి ప్రీతికరమైన మంగళవారం, నాగుల చవితి, గరుడ పంచ మి కలిసి రావడం ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ గణేశ హరిహర దేవాలయంలో తెల్లవా నుండి ప్రత్యేక పూజలు, అభి షేకాలు నిర్వహించి నట్లు తెలిపారు.



సూర్య
బుధవారం
॥ 30 జూలై 2025 ॥
రాప్తాడు, ధర్మవరం, పెనుకొండ
PUTTAPARTHI
www.suryaa.com
శ్రీ సత్యసాయి

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం

**- మంత్రి సవిత**

**రొద్దం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం రొద్దం మండలంలోని నల్లూరు పంచాయతీ కల్లుకుంట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి పాలనలో నియోజకవర్గ వ్యాప్తంగా 800 వందల కోట్ల రూపాయలతో వంతెనలు, సిసి రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోడ్లపైన ఏర్పడిన గుంతలకు గంపెడు మట్టి వేయలేదని విమర్శించారు. ఎంతోమంది ప్రమాదాలకు గురై మరణించారని మండిపడ్డారు. రాష్ట్రానికి తాగునీరు సాగునీరు, అనేక పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అని కొనియాడారు. పల్లె పండుగ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాల్లో సీసీ రోడ్లు వేశామన్నారు. ఆగస్టు



15న మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ, మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తామన్నారు. డొక్కా సీతమ్మ పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. విద్య విలువ తెలిసిన వ్యక్తి యువగల అధినేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. గ్రామాల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాలీగ్రీన్ గార్మెంట్స్ పరిశీలించిన అధికారులు



**పామిడి, మేజర్ న్యూస్ :**మండలంలోని గజరాంపల్లి గ్రామంలోని వ్యాలీగ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీని జిల్లా పరి శ్రమల కేంద్రశాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. పరిశ్రమ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మహిళల శిక్షణపై టీడీపీ నాయకులు, వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డితో సమీక్షించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నందించాలన్న లక్ష్యంతో పరిశ్రమను స్థాపించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. 4వేల మంది మహి ళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణా సమయంలో వారికి రూ.5 వేలు స్టైఫండ్ ఇవ్వడంతో పాటు ఉచిత బస్సు సౌకర్యంచు భోజన వసతులు కల్పించినట్లు వివరించారు. పరిశ్రమలతోనే వెనుక బడిన ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగావశాలు లభిస్తాయన్నారు. పరిశ్రమలోని మౌలిక సదుపాయాలు, శిక్షణా కేం ద్రాల పనితీరును అధికారులు పరిశీలించారు. మహిళలు కుటుంబ పోషణలో చేదోడుగా నిలవడంపై వారు అభినందించారు. ప్రాంతీయ అభివృద్ధికి వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్ర మలశాఖ జీఎం సీ శ్రీనివాస్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ కే రాజశేఖర్ రెడ్డి, ఐపీఓ భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులు నా వద్దకు రాలేదు : కళ్యాణదుర్గం రూరల్ సీఐ

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్:** సోమవారం గ్రీవెన్స్ సెల్ లో కొండాపురం బాధితుల ఫిర్యాదు. సీఐ వంశి శీత కన్ను,పై సూర్య పత్రికలో మేజర్ న్యూస్ ప్రచురణ. ఈ వార్తపై కళ్యాణ్ దుర్గం సిఐని వివరణ కోరగా. బాధితులు తమ వద్దకు ఇంతవరకు రాలేదని. కంప్లైంట్ కూడా నా వరకు రాలేదని, బాధితులను తాను ఇంతవరకు చూడలేదని, గతంలో ఎప్పుడూ తన వద్దకు రాలేదని, మేజర్ న్యూస్ కి వివరణ ఇచ్చారు. అయితే అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది.13వ తేదీ బాధితులు సుధారాణి శ్రీనివాసులు కొండాపురంలో తమ ఇంటి వద్ద జరిగిన గొడవకు సంబంధించి అన్ని ఆధారాలు తీసుకొని సీఐ వంశీ వద్దకు వెళ్లి తమ గోడు చెప్పుకోగా వారి వద్ద కంప్లైంట్ తీసుకోకపోగా 19వ తేదీ ఆపోజిట్ పార్టీ ఇచ్చిన కంప్లైంట్ మేరకు వీరిపై పలు సెక్షన్లు నమోదు చేశారు దీంతో ఆవేదన వ్యక్తం



అయినవారికి ఆకుల్లో..

కళ్యాణదుర్గం రూరల్ సిఐ వంశీ,

అంగన్వాడీ టీచర్ సుధారాణి ఆమె భర్త శ్రీనివాస్‌పై సీఐ, వంశీ, జులుం.

బాధితులపై శీత కన్ను, రాజకీయ నాయకులకు వత్తాసు.

13వ తేదీ కంప్లైంట్ ఇస్తే కంప్లైంట్ ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేయకుండా నిందితుల పక్షాన 19వ తేదీ కంప్లైంట్ తీసుకొని బాధితులపై కేసు నమోదు చేసిన వంశీ.

జిల్లా ఎస్పీని కలిసి గోడు చెప్పుకున్న బాధితులు.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఐన వారికి ఆకుల్లో చందంగా, ప్రవర్తిస్తున్నాడు కళ్యాణ్ దుర్గం రూరల్ సీఐ వంశీ. న్యాయం కోసం సీఐ వంశీ వద్దకు వస్తే న్యాయం చేయకుండా ఆపోజిట్ పార్టీ వారితో చేతులు కలిపి

చేసిన బాధితులు నిన్నటి దినం అనంతపురం జిల్లా ఎస్పీని కలిసి ఆవేదన వ్యక్తం చేశారు బాధితులమైన తాము తమకు న్యాయం చేయాలని స్టేషన్కు వెళ్తే తమపైనే కేసు పెట్టిన సీఐ వంశీ పై చర్యలు తీసుకోవాలని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు వచ్చి ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు తీసుకోకపోగా, వారిపైనే కేసు నమోదు చేసి పలు సెక్షన్లను నమోదు చేసిన సీఐ వారు ఇంతవరకు తన వద్దకే రాలేదని ఆ సమస్య గురించి తనకు తెలియనే తెలియదని చెప్పడం సిఐ వంశీ , విధి నిర్వహణలో ఇలా చెప్పడం కొసమెరుపు.

# వైకాపా అధినేతను కలిసిన హలుకూరు కాంతరాజు

**అమరాపురం మేజర్ న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి వారి నివాసంలో అమరాపురం మండలం వైకాపా సీనియర్ నాయకుడు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతా రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. వారితోపాటు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీ మత్తు ఉషాశ్రీ చరణ్ ఆధ్వర్యంలో కలిసి, మడకశిర రాజకీయాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నట్లు ఆయన సన్నిహితులు మడకశిర నియోజకవర్గం వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్ల పల్లి శివన్న ద్వారా నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో తెలియజేశారు. వారు తెలిపిన వివరాల మేరకు జగనన్న రానున్న రోజుల్లో పార్టీ కోసం గట్టిగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేసి గెలిపించండి. కష్టపడిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తాను అని మాట ఇవ్వటం జరిగిందనీ తెలియజేశారు. నియోజకవర్గం లో పార్టీ పరిస్థితి, కార్యకర్తలు పడుతున్న కష్టాలను వివరంగా అధినేత దృష్టికి తీసుకెళ్లటం జరిగిందన్నారు. ప్రతి విషయానికి సానుకూలంగా



స్పందించి కార్యకర్తలకు నా మాటగా మీరు మరోసారిగా సందేశం ఇవ్వాలని సూచించినట్లు తెలియజేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకర్తలను కాపాడుకోండి అని జననేత సూచించడం శుభపరిణామం రానున్న రోజుల్లో మడకశిర నియోజకవర్గంలో కీలకంగా వ్యవహరించ బోతున్నారని హలుకూరు కాంతరాజు యువ సైన్యం తెలియజేసింది.

# బత్తలపల్లిలో సీసీ రోడ్ పనుల పరిశీలన

**-ప్రజల సమస్యపై హరీష్ బాబు గారి తక్షణ స్పందన.**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :-** ధర్మవరం నియోజక వర్గంలోని బత్తలపల్లి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం పరిశీలించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, పనుల నాణ్యతపై అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా, స్థానిక నివాసితులు ఒక ప్రధాన సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డుకు చాలా దిగువన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం కారణంగా, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారని వారు విన్నవించారు. వెంటనే స్పందించిన హరీష్ బాబు విద్యుత్ శాఖ అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, మండల అధ్యక్షుడు భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, కావేటి మల్లికార్జున, రామకృష్ణ నాయుడు, తాళ్లూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్ మనీ గ్యాంగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- కాల్ మనీ గ్యాంగ్ దాడికి గురైన రమణ కుటుంబానికి శ్రీరామ్ పరామర్శ**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** కాల్ మనీ గ్యాంగులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాల్ మనీ గ్యాంగ్ దాడికి గురైన పట్టణంలోని శాంతినగర్ కు చెందిన రమణ కుటుంబాన్ని శ్రీరామ్ పరామ ర్శించారు. మంగళవారం నేరుగా వారి ఇంటికి వెళ్లి అసలు ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. అప్పు ఎంత తీసుకున్నారు ఎవరి వద్ద తీసుకున్నారు వడ్డీ ఎంత ఇలాంటి వాటిపై ఆరా తీశారు. గతంలో కూడా ఇలానే దాడులు జరిగాయని రమణతోపాటు ఆయన భార్య భారతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు ఉన్నారు.. మహిళలు ఉన్నారని చూడకుండా దాడి చేశారని వాపోయారు. అయితే ఇలాంటి వేధింపులపై మీరు ముందే ఫిర్యాదు చేసి ఉంటే బాగుండేదని శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో కాల్ మనీ గ్యాంగుల బాధితులు ఎవరైనా ఉంటే... ధైర్యంగా ముందుకు రావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పోలీసుల ద్వారా వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సందా రాఘవ, పరిసే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

**-మేయర్ మహమ్మద్ వసీం విమర్శ**



**అనంతపురం, మేజర్ న్యూస్** గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని 32వ డివిజన్ పరిధిలో నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని విమర్శించారు. ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమన్నారు. కూటమి వైఫల్యాలను ఇంటింటా ఎండకడతామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తోందన్నారు. వైసీపీ పాలనలో 32వ డివిజన్ పరిధిలోనే రూ 1.5కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వంలో అభిరుద్ధి ఊసే లేదని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు దాదా ఖలందర్, భరద్వాజ్, కాకర్ల శీనా, శోభ, ఉషా, కుమార్, కిరణ్, సంతోష్, సుకుమార్, అశోక్, పెన్నోబిలేశు, జయరాం, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేసిన ఎంపీపీ ప్రమీల మూర్తి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పాలసముద్రం గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ సెంటర్ ని ఆకస్మికంగా ఎంపీపీ ప్రమీల మూర్తి తనిఖీ చేశారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లోని రికార్డులను పరిశీలించారు. ఆయాలు పిల్లలను ఇంటి వద్ద నుండి పిలుచుకొని వచ్చి మరలా ఇంటి వద్ద వదిలి పెట్టె బాధ్యత మీదే అని తెలిపారు.

## వేగంగా అక్రమ నిర్మాణాల తొలగింపు



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి స్థలాల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు పనులు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ఆధ్వ ర్యంలో తొలగింపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా నాలుగు రోడ్ల కూడలి, ఆర్ అండ్ బి స్థలాల్లో ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు ఒక ప్రాము ఖ్యతను సంతరించు కుంది. ధర్మవరం, పుట్టపర్తి, పెనుగొండ ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ఆక్ర మణల తొలగింపు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నాలుగు రోడ్ల కూడలి లో ఉన్న సూర్య కాంప్లెక్స్ వ్యాపార సముదాయం నుండి పోలీస్ స్టేషన్ వరకు, ధర్మవరం రహదారిపై కి వచ్చిన దుకాణ సముదాయాలను అధికారులు తొలగించే క్రమంలో ఆ భవన సముదాయాల యజ మానులు కొంతమంది నిలుపుదల కోరుతూ విన్నవించు కున్న ప్పటికీ అధికారులు ససేమీరా అనడంతో యజమానులు ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోయారు. శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శత జయం తోత్స వాలు సమీపి స్తున్న తరుణంలో వీలైనంత త్వరగా రహదారులు ప్రక్షాళన కార్యక్రమం పూర్తి చేయాలన్న పట్టుద లతో ఆర్డీవో సువర్ణ ఆధ్వర్యంలో అధికా రులు ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ముమ్మరం చేశారు. ఉదయం నుండే నిర్మాణాల తొలగింపు పనులు ప్రారంభమై అర్ధరాత్రి 12 గంటలు సమయం వరకు జెసిబి, హిటాచి లతో అక్రమ నిర్మాణాలు తొలగింపు ప్రక్రియలో వేగవంతంగా కొనసా గిస్తున్నారు. దీర్ఘకాలి కంగా ఉన్న రోడ్ల విస్తరణ పనులు చేపట్టడంలో ఆ అధికారి చొరవ పట్ల కొత్తచెరువు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయితే కొత్తచెరువు అభివృద్ధి జరుగుతుం దని కొత్తచెరువు ప్రజలు ఆకాంక్షిస్తు న్నారు. అదేవిధంగా ఒక నూతన శోభ సంతరించు కుంటుందని, గ్రామ ప్రజలు చర్చించుకుంటూ.. ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## స్థలాన్ని కబ్జా చేసి బెదిరిస్తున్నారు..
### ఎస్పీకి ఫిర్యాదు చేసిన మహిళ

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో స్థానికేతరుల భూములకు రక్షణ లేకుండా పోయిందని హైదరాబాద్ కి చెందిన శ్రీ సత్యసాయి భక్తురాలు గాయత్రి అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పుట్టపర్తిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ 2018 సంవత్సరంలో పుట్టపర్తి సర్వేనెంబర్ 356-1 లో 5 సెంట్లు విస్తీర్ణం గల 6వ నెంబర్ ఫ్లాట్ కొనుగోలు చేస్తే ప్రస్తుతం ఆ ఫ్లాట్ ను స్థానికంగా ఉన్న రవీంద్ర,భారతి అనే వ్యక్తులు కబ్జా చేశారని ఆరోపించారు. కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొచ్చినప్పటికీ నాపై దాడులకు దిగి బెదిరిస్తున్నారని వాపోయారు. మా నాన్న కాలం నుంచి శ్రీ సత్యసాయి భక్తులుగా మేము ప్రతి ఏటా ఇక్కడకు విచ్చేస్తుంటామన్నారు. ఓ పెద్ద ప్రముఖ కంపెనీలో ఉద్యోగ విరమణ చేసిన తాను ప్రస్తుతం ఇక్కడే నివాసం ఉండాలని ఇల్లు కట్టుకునేందుకు వచ్చి చూస్తే నా భూమి కబ్జాకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేశానన్నారు. వెంటనే స్పందించిన ఎస్పీ రత్న విచారణ జరిపి తనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి తన స్థలానికి, తనకు రక్షణ కల్పించాలని బాధితురాలైన సత్యసాయి భక్తురాలు గాయత్రి కోరుతున్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనల మేర పంటలు సాగు చేయాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వ్యవసాయ అధికారులు, శాస్త్రవే త్తలు సూచనలు మేరకు అదును లో పంటలు సాగు చేయాలని వ్యవసాయ ఎగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీ వాణి తెలిపారు. పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఆనంద్ వేరుశనగ పంట ను పరిశీలించి ప్రభుత్వం వారు సూచించిన ఎరువులను మందులను వాడాలని దాని ద్వారా అధిక దిగుబడును పొందాలని, రైతులు నష్టపోకుండా ప్రతి పంటకు భీమా చేయించుకోవాలని, పంటలు సకాలంలో వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రీ వాణి తో పాటు ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది లక్ష్మి , రైతులు బీడుపల్లి జయప్ప, రాము, మారుతి, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలన చట్టాలకు సంబంధించి గోడ పత్రికలు ఆవిష్కరణ

**పరిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రెడ్డప్ప అధ్యక్షతన గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీలు మండల వ్యాప్తంగా ఏర్పాటు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ అధికారులు మురళి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ సహకారంతో కర్ణాటక బార్డర్ పరిగి నందు బాల్య వివాహ నిర్మూలన బాల్య వివాహాల నిరోధన బాలల రక్షణ కమిటీలు బలోపేతానికి అందరు బాధ్యత తీసుకోవాలని కమిటీలు గ్రామస్థాయి నుంచి ప్రతినెల నిర్వహించిన సమయంలో సమావేశాలు జరిపినప్పుడే బాల్యవివాహాలు బాలల చట్టాల రక్షణకు అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలన చట్టాలకు సంబంధించి గోడపత్రికలను బాలల సంరక్షణ విభాగం ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మార్వో హసీనా సుల్తానా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు వీఆర్వోలు మహిళా పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు సోషల్ వర్కర్ ఆనంద్ ఓ ఆర్ డబ్ల్యు మేఘన తదితరులు పాల్గొన్నారు.

## మనూరు పంచాయతీలో సౌర విద్యుత్ ప్రాజెక్ట్ పై గ్రామసభ నిర్వహణ.



**మడకశిర మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండలం లోని ఆరు గ్రామపంచాయతీ లకు2000మెగావాట్ల విద్యుత్ సోలార్ ప్రాజెక్ట్ రావడం జరిగినది మంగళవారం రోజు మనూరు గ్రామ పంచాయతీ నందు గ్రామసభ నిర్వహించి రైతుల సందేశాలు తీర్చడం జరిగింది. గ్రామసభలోనే100మంది వరకు రైతులు సోలార్ ప్రాజెక్టుకు భూములు ఇవ్వడం జరిగింది అనంతరం గ్రామసభకు విచ్చేసిన ప్రజలు రైతులు మాట్లాడుతూ..సౌర విద్యుత్ ప్రాజెక్టును మా పంచాయతీకి తీసుకువచ్చి నందుకు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి,మారుతి రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ లక్ష్మీపతి,పంచాయతీ అధ్యక్షుడు, లక్ష్మీనారాయణ, కుమార్, లక్ష్మీనరసప్ప, డీలర్లు బూత్ ఇంచార్జ్లు మనూర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు రిటైర్డ్ ఆర్డిఓ మండల సర్వేయర్, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి
# తగు చర్యలు చేపడతాం.
### మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, వైస్ చైర్మన్ హనుమంత్.



**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని సింహగిరి ఫోర్ వీల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన డ్రైవర్స్ కాలనీని మంగళవారం మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, వైస్ చైర్మన్ హనుమంతు పరిశీలిం చారు. ప్రధానంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. తొలుతగా తమ సమస్యలను తెలుసుకోవడానికి వచ్చిన చైర్మన్, వైస్ చైర్మన్ కు అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ అదేవిధంగా యూనియన్ సభ్యులు వారికీ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులైన సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, డ్రైవర్స్ కాలనీలో ప్రధా నంగా సిసి రోడ్లు, వీధిలైట్లు అదేవిధ గా తాగునీటి బోర్ కు స్టార్టర్ లేదని వారికి వివరించారు. అనంతరం సమస్య లు విన్నవారు కాలనీలోని సమస్యల ను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వద్ద చర్చించి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని డ్రైవర్ కాలని వాసులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, యూనియన్ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కునుకుంట్లలో పరిటాల శ్రీరామ్
### "మీ సమస్య - మా బాధ్యత"



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** పరిటాల శ్రీరామ్ ఇటీవల "మీ సమస్య - మా బాధ్య త" అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడమే లక్ష్యంగా పెట్టుకున్న ఒక వినూత్న కార్యక్రమం.ఈ కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో ప్రారంభమైంది. ఇందులో భాగంగా మంగళవారం తాడిమర్రి మండలంలో కునుకుం ట్ల గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా అయన పరిటాల శ్రీరామ్ స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అర్జీల రూపంలో స్వీకరిస్తు న్నారు. పింఛన్లు, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణాలు వంటి అనేక సమస్యలు ఈ కార్యక్రమంలో ఆయన దృష్టికి వస్తున్నాయి. కొన్ని సమస్యలకు అక్కడిక క్కడే పరిష్కారం చూపించడానికి ప్రయత్నిస్తున్నారు. దీని కోసం సచివాలయ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన "సుపరి పాలన తొలి అడుగు" కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరించడా నికి ఒక అడుగు ముందుకేసి ఈ "మీ సమస్య - మా బాధ్యత" కార్యక్రమాన్ని చేపట్టా రు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే వరకు విశ్రమించకుండా కృషి చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. శ్రీరామ్ "మీ సమస్య - మా బాధ్యత" కార్యక్రమం ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి, వారికి మెరుగైన పాలన అందించడానికి మంచి ప్రయత్నం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ కుచి రాము, టి ఎన్టీయూ సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటి మదుగు హర్షవర్ధన్, మండల నాయకులు పక్కిరారెడ్డి , శ్రీనివాసరెడ్డి, ఒబిలేసు ముసుగు శ్రీనివాసులు, వినోద్ కుమార్ ,సతీష్ రెడ్డి , శేషనంద రెడ్డి,గడ్డం గోపాల్ రెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై సర్వసభ్య సమావేశం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం మంగళవా రం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో చినగానిపల్లి విద్యుత్ సమస్య నెలకొందని, సబ్స్టే షన్ లో ఉత్పన్నమవు తుందని వెంటనే సమస్య పరిష్కరించాలని జెకె పల్లి గ్రామానికి చెందిన నాగరాజు డిమాండ్ చేశారు. సమస్య పై ఎంపీపీ స్పందిస్తూ విద్యుత్ ఏ ఈ నీ పరిష్కరించాలని కోరారు. మండల వ్యాప్తంగా 49 హై స్కూలు ఉన్నాయని, ఎంఈఓ పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం చేపట్టా లని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందజేసినట్లు ఎంఈఓ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం అన్ని గ్రామాల్లో నిర్వహిం చామని చెప్పారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడు తూ మామిడి, సపోట, అరటి తోటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తుంది అని, రైతులు దరఖాస్తు చేసుకోవ చ్చని తెలిపారు ఐసి డిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడి స్కూల్ బాగా పనిచేస్తున్నాయనీ, కేంద్రాలలో చిన్న పిల్లలకు భోజనము సౌకర్యం బాగా పెడుతున్నామని చెప్పారు. మండల తహసిల్దార్ మాట్లా డుతూ మండల వ్యాప్తంగా రీ సర్వే జరుగుతున్నది ఏమైనా పొరపాట్లు ఉంటే రీ సర్వే చేయించు కోవాలని చెప్పారు. అదే విధంగా ప్రసాద్ రెడ్డి వీటన్నింటిపై అధికారులు ఫాలో చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో మండల అధికా రులు , ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతం కోసం నూతన కమిటీలు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మండలంలో బలోపేతం చేయడం కోసం 14 పంచాయతీలలో తిరిగి గ్రామ కమిటీలను ఎంపిక చేస్తున్నట్లు జనసేన మండల కన్వీనర్ బడిశం మహేష్ తెలిపారు. అందులో భాగంగానే ఒక్కొక్క పంచాయతీలో నలుగురిని ఎంపిక చేసి మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీ లకు పార్టీ అధిష్ఠానం పంపి ఉన్నట్లు తెలిపారు. దీంతో మండలంలోని 14 పంచాయతీలలో 56 మంది కమిటీ సభ్యు లను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. రాబోవు కాలంలో జనసేన పార్టీ ప్రజా సమస్యల పరి ష్కారం కోసం గ్రామాల లో పర్యటించి కృషి చేయనున్నట్లు తెలిపా రు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

# మొక్కజొన్న పంట సాగుపై రైతులకు అవగాహన



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధి లోని ఎగుపల్లి గ్రామ రైతులకు మంగళవారం పుట్టపర్తి రీచార్జ్ సెంటర్ వ్యవసాయ శాఖ డిడిఏ రామా నాయక్, చైతన్యలు గ్రామంలో మొక్కజొన్న పంట సాగుకు వాడాల్సిన ఎరువులు, పంట సాగు విధానంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా డాట్ సెంటర్ నుంచి హాజరైన శాస్త్రవేత్త రామసుబ్బయ్య మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు ఎరువులు వాడే విధానం వివరించడం జరిగింది. వివిధ రకాల నీళ్లలో మొక్కజొన్న సాగు చేయవచ్చు అని, గడప, లోతైన మధ్యరకం రేగడి నేలలు మొక్కజొన్న పంట సాగుకు అనుకూలమైనవి అని తెలిపారు. చౌడు భూములు నీరు ఇంక ని భూములు నిల్వ, నీ రు నిల్వ ఉండే భూములు మొక్క జొన్న వేయుటకు పనికిరాని తెలిపారు. మొక్కజొన్న సూర్యరశ్మిని బాగా ఉపయోగించుకుంటుందని దీని పోషకాల ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉంటుందని 10 టన్నులు అనగా ఎగరాకు 8 బండ్ల పశువుల 20 సైతం వేసి పంట సాగు బాగా వస్తుందని తెలియజే శారు. అదేవిధంగా నీటి వసతి పంట అయితే విత్తే సమ యంలో మొత్తం భాస్వరం, పొటా షియం వేయాలని, నత్రజని అయితే ఒకటి బై నాలుగోవం తు వేయాలన్నారు. ఐదు ఆరు ఆకులు వేసిన మొక్కలో రెండు లేదా మూడవ ఆకులో లోప లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి ఆకు మధ్య లో ఈనకి ఇరువైపులా పసుపు చారలు ఏర్పడతా యి. ఆకుకు మధ్య ఈయనకి ఇరువైపులా ఆకు చివరి భాగం ఆకు పచ్చగానే ఉంటుంది క్రమంగా పసుపు చారలు గోధుమ రంగుకు ఊదా రంగుకు మారు తాయి. కంకితోపాటు తయారయ్యే కుచ్చు రావడం ఆలస్యం అవుతుంది తీవ్రంగా ఉన్నప్పుడు కొత్తగా వచ్చే ఆకులు తెల్లగా ఉంటాయి. దీనినే తెల్ల మొగ్గ రోగం అని అంటారు జింకును సరిదిద్దడానికి హెక్టారుకు 50 కిలోల జింగ్ సల్ఫేట్ వేయాలి. ఇది మూడు పంటలకు సరిపోతుంది పైరు మీద లోపల క్షణాలు కనిపించినప్పుడు జీరో పాయింట్ టు శాతం జింక్ సెల్ఫేట్ 2 ద్రావణాన్ని వారం రోజుల తేడాతో మూడుసార్లు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి బి.శ్రీహరి నాయక్, రెడ్స్ సంస్థ ప్రతి నిధి మల్లప్ప , వి ఎస్ ఏ ఉమా మహేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా అధికారులు



**హిందూపురం మేజర్ న్యూస్:–** స్థానిక పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ ను మంగళవారం అనంతపురం డిప్యూటీ కమిషనర్ పి.నాగ ముద్దయ్య,ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్ డెంట్ శ్రీరామ్ లు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్లో రికార్డు లను పరిశీలించి, ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య, వారి సిబ్బందితో పలు విషయాలను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలనీ, కల్లు దుకాణల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మక దారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, కల్తీ కల్లు విక్రయ దారుల మీద పిడి యాక్ట్ నమోదు చేయాలని, కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారుల మీద కేసులు నమోదు చేసి, పాత ముద్దాయి లను, అనుమానితులను బైండోవర్ చేయాలని, రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని, ఎక్కువ కేసులు కల్గిన వ్యక్తుల మీద జిల్లా బహిష్కరణ చెర్యలు చేపట్టాలని తెలుపడమైనది. పరారయినట్టి ముద్దయులను అరెస్ట్ చేయవలసినది గా ఆదేశించారు. ఇతర రాష్ట్ర మద్యం పై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయమన్నారు. మద్యం దుకాణము నందు మద్యం ఎం ఆర్ పి ధరలకు అమ్మాలని, బెల్టు దుకాణాలు మీద కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. మెత్తనాల్ యూనిట్లను ఆకస్మిక తనిఖీ చేసారు.తదనంతరం హిందూపురం మండలం తూమకుంట చెక్ పోస్ట్ ను తనిఖీ నిర్వహించి సిబ్బందికి వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పేర్కొన్నారు.సిబ్బంది చెక్ పోస్ట్ నందు సరిగా విధులకు హాజరు కావడం లేదని రికార్డు లను పరిశీలించి తనకి నిర్వహించారు. సదరు సిబ్బంది విధుల పట్లా అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేసారు. అదేవిధంగా చిలమత్తూరు మండలం కు చెందిన ఇద్దరు వ్యక్తులు వద్ద నుండి హైవార్డ్స్ విస్కీ 114 కర్ణాటక రాష్ట్రం మద్యం (13.02 లీటర్లు) ను స్వాధీన పరచుకొని రెండు కేసులు నమోదు చేయడం జరిగింది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

## నేడే బెలుగుప్పలో శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి అవతార శత జయంతి ఉత్సవాలలో భారతదేశ వ్యాప్తంగా 5రథములు దేశం నలుమూలలా 3లక్షల 50 వేల కిలోమీటర్లు 5వేల గ్రామాల గుండా జరుగుతున్న ఆధ్యాత్మిక రథయాత్రలో భాగంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో విశ్వశాంతి కొరకు తలపెట్టిన శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం ఈ దివ్య ప్రేమ ప్రవాహిని రథయాత్ర స్వామి వారి అనంతమైన దైవ ప్రేమను నింపినా యాత్రగా భావించి బెలుగుప్ప గ్రామంలో బుధవారం ఉదయం 11:30 గంటలకు జరిగే ఈ పవిత్ర రథయాత్రలో పాల్గొని స్వామివారి కృపను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, సేవాదళ్ సభ్యులు, యువత బాలవికాస్, గురువులు, విద్యార్థులు, భజన మండలి సభ్యులు పాల్గొని ఈ రథయాత్రను విజయవంతం చేయవలసిందిగా శ్రీ సత్య సాయి సేవ సమితి మరియు గ్రామ ప్రజలు తెలిపారు.

## ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులో

# కేబుల్స్ విభజన, బస్ బార్‌లు ఏర్పాటు



**అనంతపురం, మేజర్ న్యూస్,**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, అనంతపురం నందు 29-07-2025 న ఏఎంసీ విభాగము దగ్గర ఉన్నప్రధాన ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులో కేబుల్స్ సంఖ్య ఎక్కువగా ఉండటంతో అవి ఒకేచోట గుంపుగా ఉండిపోయి, ఓవర్‌హీట్ మరియు షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నది. ఈ సమస్యను గుర్తించిన ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు వారు ప్రధాన పర్యవేక్షకుడు దృష్టికి తీసుకొని రావడం జరిగినది. వెంటనే, మా అధికారులతో ఒక సాంకేతిక కమిటీని నియమించడం జరిగినది. ఆ కమిటీ పరిశీలనలో ఈ సమస్యపై సమగ్రమైన నివేదిక రూపొందించబడింది.కమిటీ సిఫారసుల ప్రకారం, ప్యానెల్ బోర్డులోని కేబుల్స్‌ను విభజించి, మరింత భద్రతతో నిర్వహించేందుకు కొత్తగా 600 amps సామర్థ్యంతో రెండు బస్ బార్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ బస్ బార్‌లకు ప్యానెల్ బోర్డు నుండి వచ్చే కేబుల్స్‌ను సక్రమంగా మార్గనిర్దేశం చేసి, బస్ బార్‌లలోకి కనెక్ట్ చేయడం జరిగింది. ఫలితంగా, విద్యుత్ సరఫరా సమర్థంగా సాగుతోంది మరియు ప్రమాదాలు నివారించబడతాయి.ఈ మొత్తం ప్రక్రియ నిపుణుల పర్యవేక్షణలో, ప్రమాణాలు పాటిస్తూ విజయవంతంగా పూర్తయ్యింది. అధికారుల ముందస్తు జాగ్రత్తల వల్ల ఈ మార్పులు సమయానుసారంగా చేపట్టబడటం ద్వారా భద్రతా ప్రమాణాలు మరింతగా బలపడ్డాయి.అంతేకాకుండా ఈ బస్సు బార్లు ఏర్పాటు చేయడం వల్ల కొన్ని వార్డులకు సంబంధించి పవర్ పోయిన సమయంలో జనరేటర్ లేనందున ఇబ్బంది గా ఉండేది . ఇప్పుడు ఆ వార్డులకు సంబంధించిన కేబుల్ కూడా బస్ బార్ లో ఇవ్వడం వల్ల జనరేటర్ ఉన్నదని తెలియజేస్తున్నాం.ప్యానెల్ బోర్డులో ఉన్నటువంటి అత్యవసర విభాగాలు కు సంబంధించి కేబుల్ ఉన్నందున ఆ యొక్క విభాగాలకు జెనరేటర్ అందించి విద్యుత్ అంతరాయం జరగకుండా చూసుకోవడం జరిగింది వాటి తో పాటు ముందు జాగ్రత్తలు తో పేషెంట్ కు సంబంధించి వెంటిలేటర్స్ ను, యాంబూ బ్యాగ్స్ మరియు వివిధ రకాల మెడికల్ ఎక్విప్మెంట్ లు బయో మెడికల్ ఇంజనీర్ పర్యవేక్షణలో ఉంచి చూసుకోవడం జరిగింది.ఈ పనులకు సంబంధించి పర్యవేక్షణలో ప్రధాన పర్యవేక్షకుడు డాక్టర్ మేడా ఆత్మారాం, ఎమర్జెన్సీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ శ్రీనివాసులు ,మెడిసిన్ హెచ్ ఓ డి భీమసేన ఆచారి,హాస్పిటల్ అడ్మిస్ట్రేషన్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ శౌరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య కుమార్ మరియు ఆర్ఎంవోలు డాక్టర్ రామకృష్ణ, హేమలత, ఎలక్ట్రికల్ ఇన్- చార్జ్ హరి ప్రసాద్ , బయోమెడికల్ ఇంజనీర్ గురుబసవ , మరియు ఎలక్ట్రిషన్లు నాగేశ్వర్ రావు సుధాకర్, నరసింహ పాల్గొనడం జరిగింది.

## రీ సర్వే పై రైతులకు

# అవగాహన కల్పించండి

- రైతు కుటుంబ సభ్యుల సమక్షంలో రీ సర్వే చేయండి
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ధర్మవరం మండలం పోతులనాగేపల్లి గ్రామంలో జరుగుతున్న రీసర్వే ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ సర్వే నెంబర్ లో రీ సర్వే చేస్తున్నారని, రైతులు ఎవరు అని అడుగగా..సర్వే నెం. 114, 153 భూమిలో రీ సర్వే చేస్తున్నామని, పోతిరెడ్డి, వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి అనే రైతు లు అని అధికారులు బదులిచ్చారు. రైతు కుటుంబ సభ్యుల సమక్షంలో రీ సర్వే చేయాలని..ఇలా చేస్తే భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తవన్నారు. రీ సర్వే చేస్తున్న వారి పొలాల్లో సంబంధిత కుటుంబ సభ్యులందరూ రీ సర్వే పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మండల సర్వేయర్.. తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనకు కార్యకర్తలు సన్నద్ధం

**పి.వి.ఎన్ మాధవ్ గారి జిల్లాపర్యటనను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు ప్రారంభం.**
**ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా విధుల్లో నిలవాలి: హరీష్ బాబు.**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:–** ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పి.వి.ఎన్. మాధవ్ ఈ నెల 31వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాకు తొలిసారి పర్యటించనున్న సందర్భంగా, ఈ పర్యటనను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో బీజేపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఈక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, మంగళవారం, బత్తలపల్లి మండల కేంద్రంలో ఒక విశేష ప్రణాళికా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో పి.వి.ఎన్. మాధవ్ జిల్లాపర్యటనను పురస్కరించుకుని నిర్వహించాల్సిన స్వాగత కార్యక్రమాలు, ర్యాలీలు, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు, వాహన సదుపాయాలు మరియు స్థానిక నాయకత్వంతో సమన్వయ అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ, పి.వి.ఎన్. మాధవ్ రాష్ట్రానికి నాయకత్వం వహించనున్న తొలి పర్యటన ఇది. ఈ సందర్భంగా మన జిల్లా నుండి పార్టీ శక్తిని, నియమిత శైలిని, క్రమశిక్షణను వారు ప్రత్యక్షంగా చూడగలుగుతారు. ప్రతి కార్యకర్త తగిన బాధ్యతతో వ్యవహరించి, కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు ముందుండాలి, అని అన్నారు. అలాగే, పార్టీ బలోపేతానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి, ప్రజలతో బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ పర్యటన మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, మండల అధ్యక్షుడు భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, మల్లికార్జున, రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడమే మా అజెండా

**- ధర్మవరంలో 4వ రోజు మీ సమస్య - మా బాధ్యత**
**- పరిటాల శ్రీరామ్**



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఒక మంచి కార్యక్రమం చేస్తున్నప్పుడు విమర్శలు సహజంగా ఉంటాయని వాటిని పట్టించు కుంటే ముందుకు వెళ్లలేమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో నాల్గవ రోజు కూడా మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమం కొనసాగింది. 1వ వార్డ్ గూడ్స్ షెడ్ కొట్టాలు స్కూలు వద్ద, 2వ వార్డు శారదా నగర్ సచివాలయం వద్ద, 3వ వార్డు శాంతినగర్లోని జక్కా సతీష్ బిల్డింగ్ వద్ద, 4వ వార్డు 6వ క్రాస్ వద్ద గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పింఛన్ కు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి. చేనేత కార్మికులు పింఛన్లు కావాలంటూ శ్రీరామ్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ కార్డులు, తల్లికి వందనంలో సాంకేతిక కారణాల వల్ల పథకం అందకపోవడం, విద్యుత్ సమస్యలు, ఇళ్ల పట్టాలకు సంబంధించిన సమస్యల పై ఫిర్యాదులు అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాల్సిన బాధ్యత మాపై ఉందని.. అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇలాంటి కార్యక్రమం పై కూడా విమర్శలు చేయడం సరికాదన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల్లో కనీసం కొన్ని అయిన పరిష్కరించాలన్నదే మా లక్ష్యం అన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం మొదలు పెట్టామని ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. బిజెపి, టిడిపి నాయకుల మధ్య చిన్న చిన్న అపోహలు ఉండటం సహజమని.. అయితే ఇవన్నీ ప్రజలపై ప్రభావం చూపకుండా చేస్తున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల్లో మంత్రి సత్య కుమార్ ద్వారా పరిష్కారమయ్యేవి కూడా ఉన్నాయని... ఖచ్చితంగా ఆయనతో కూడా కూర్చుని మాట్లాడుతామని శ్రీరామ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజల వద్దకు రావడంలేదని.. తాము ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండాలనే.. మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, సందా రాఘువ, పరిసే సుధాకర్, రాళ్లపల్లి షరీఫ్, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాల్ మనీ మాఫియాల దుర్మార్గాలు బయట పెట్టింది బీజేపీనే!

**- కేతిరెడ్డి పాలన అంటే పేకాట, కాల్ మనీ, మద్యం, ఫ్యాక్షన్ తో భ్రష్టుపట్టింది**
**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్న కాల్ మనీ మాఫియాల దుర్మార్గపు చర్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. దీనివల్ల పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. కాల్ మనీ కి రమణ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరంలో కాల్ మనీ బాధితులకు రక్షణగా ఎన్డీఏ కార్యాలయం ముందుకు వచ్చిందని తెలిపారు. ఇకపై ఎవరి పైనైనా అక్రమ వడ్డీ వసూళ్ల పేరుతో వేధింపులు జరిగినా పీడీ యాక్ట్ నమోదు చేయిస్తాం అన్నారు. ఈ కాల్ మనీ వ్యవస్థకు ప్రధాన ప్రోత్సాహకుడు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఆయన హయాంలో ధర్మవరం నియోజకవర్గం అక్రమాల కేంద్రంగా మారిందని విమర్శించారు. ల్యాండ్, శాండ్, మైన్, వైన్ లాంటి అక్రమ రవాణా, పేకాట శిబిరాలు, మద్యం సరఫరా, గంజాయి స్మగ్లింగ్, ఫ్యాక్షన్ మద్దతు వంటి అనేక అక్రమ కార్యకలాపాలకు కేతిరెడ్డి మరియు అతడి అనుచరులు పాల్పడినట్లు హరీష్ బాబు ఆరోపించారు. ఈ వ్యవహారాల వల్ల ధర్మవరం పేరు దేశ వ్యాప్తంగా చెడిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక పారదర్శక పాలనకు ప్రతీకగా నిలుస్తున్నారని, ఆయన నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుండగా, కేతిరెడ్డి లాంటి వ్యక్తులు నియోజకవర్గాన్ని మళ్లీ చీకటి దశలకే నెట్టే ప్రయత్నం చేస్తున్నారని హరీష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బిజెపి మైనార్టీ నాయకులు నబి రసూల్, చంద్రమౌళి, గంగాధర్, చిన్న లింగమయ్య, జూటూరు వెంకటేష్, ప్రకాష్ గౌడ్, బండపల్లి రాజు, సోమ్లా నాయక్, మహిళా నాయకురాలు వరలక్ష్మి, జగ్గా నాగరత్నమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పంచాయతీల్లో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం

**- నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండల పరిధిలోని తుమ్మ ల సుబ్బారావు పేట గ్రామ పంచా యతీలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూరల్ మండల టిడిపి నేతలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను విచ్చినం చేసి పాలన చేయడం వల్ల గ్రామీణ స్థాయిలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ ను పరిటాల శ్రీరామ్ మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఏర్పాటు చేశాడని అన్నారు. బుధవారం నుంచి నుంచి టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ధర్మవరం రూరల్ మండల పరిధిలో కూడా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్తులందరూ పాల్గొని తమ సమస్యలను వినతిపత్రం రూపంలో తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, గోట్లూరు శ్రీనివాసులు , విజయ సారథి చౌదరి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, ఏగినాటి రమణ ,విజయ్ చౌదరి ,భాస్కర్ చౌదరి , ,అమర సుధాకర్, దలవాయి కుళ్లాయప్ప, బిల్వంపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు

# రేపటి నుంచి జిల్లాలో మంత్రి సత్యకుమార్ పర్యటన



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ గురువారం నుంచి నుంచి రెండు రోజులపాటు సత్యసాయి జిల్లాలో సుడిగాలి పర్యటన చేపడుతున్నారు. గురువారం ఉదయం 10:00 గంటలకు పుట్టపర్తి లోని సైమా హొటల్ నుండి ఆర్ వి జె ఫంక్షన్ హాల్ వరకు ఏర్పాటుచేసిన శోభా యాత్ర కార్యక్రమంలో పాల్గొంటారు. 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పుట్టపర్తి ఆర్ వి జె ఫంక్షన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసినబిజెపి జిల్లా స్థాయి సభ్యుల సమావేశం కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:00 గంటలకు బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొంటారు.సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో హౌస్ సైట్లపై ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.ఆగస్టు1న శుక్రవారం ఉదయం10:00 గంటలకు ధర్మవరం పట్టణం, గాంధీ నగర్ లో పెన్షన్ల పంపిణీ, రోడ్లు మరియు మురుగు కాలువలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ధర్మవరం కాలేజీ సర్కిల్ లో మన ధర్మవరం గార్డెన్ ప్రారంభోత్సవం క్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:30 నిమిషాలకు వ్యవసాయ మార్కెట్ యార్డు పాలక మండలి సమావేశం కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం కోర్టు హాల్లో ఏర్పాటుచేసిన పీ4 మెంటార్స్ కార్యక్రమంలో పాల్గొంటారనీ మంత్రి కార్యాలయం పేర్కొంది.

# నేడు వడిగేపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

గోరంట్ల, మేజర్ న్యూస్ : పుట్టపర్తి రెవెన్యూ డివిజినల్ అధికారి సువర్ణ ఆదేశముల మేరకు జన్–2025 మాసమునకు సంబంధించి "పౌర హక్కుల దినోత్సవమును" గోరంట్ల మండలంలోని వడిగేపల్లి గ్రామము లోని యస్.సి. కాలనీ నందు నేడు బుధవారం 30వ తేదీన ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమమునకు డివి ఎంసి సభ్యులు కూడా వడిగేపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు, హాజరు కావాలన్నారు.

# నేడు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**డాక్టర్ రామ్మోహన్ చౌదరి**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ మరియు పరిటాల సిద్ధార్థ సహకారంతో నేడు ఉచిత గుండె వైద్య శిబిరా న్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముత్యాలంపల్లి డాక్టర్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. డాక్టర్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ రామగిరి మండలంలోని నసనకోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ శిబిరంలో ఉచితంగా బ్లడ్ షుగర్స్, బిపి, ఈసీజీ ,2డి ఎకో చేయబడునని తెలిపారు. అలాగే గుండె నొప్పి, ఆయాసం మొదలైన వ్యాధులు అన్నిటికి ఈ శిబిరంలో వైద్యం చేయబడునని డాక్టర్ రామ్మోహన చౌదరి తెలిపారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం కూడా కలదని, ఉచిత వైద్య శిబిరాలు మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారి సహకారంతో జరుగుతున్నాయి ఆయన తెలిపారు. టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, టిడిపి యువ నాయకుడు శ్రీధర్ నాయుడు వీరి నేతృత్వంలో రాప్తాడు నియోజకవర్గం లో అనేక ఉచిత గుండె వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం: కాలవ భరత్

### మీకు మేమున్నామంటూ అభయ మిస్తున్న కాలవ భరత్

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం తాళ్లకెర గ్రామ వాసి ఎస్సీ కాలనీకి ముఖ్య వ్యక్తి తన జీవితం ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం శ్రమించి పార్టీ కష్ట కాలంలో కూడా పార్టీ సిద్ధాంతాల కోసం పని చేసాడు గ్రామ దళిత నాయకుడు ఈరోజు తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు, ఈ విషయం తెలుసుకొని మన బడుగు బలహీన వర్గాల ఆశ జోతి అయినటివంటి మన ప్రియతమ ప్రభుత్వవిఫ్ కాలవు శ్రీనివాసులు ముద్దు బిడ్డ డైనమిక్ లీడర్ కాలువ భరత్ కుమార్ తాళ్లకేర గ్రామానికి వచ్చి దళిత సీనియర్ లీడర్ అయినటువంటి వీరభద్రప్ప వారి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబానికి 10,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందిస్తూ భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా నిలబడ తామని భరోసా ఇచ్చారు, ఆయన ఆత్మకు శాంతి సమకూర్చాలని దేవుని



ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని నింపాలని దేవుని ప్రార్థిస్తున్నాను, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న, మండల కన్వీనర్ గిరి మల్లప్ప, వీరాపురం సర్పంచ్ నాగరాజు, బేలోడు సంజీవ పై దొడ్డి రాజు, కేపీ దొడ్డి నాగరాజు కేపి కుంట రాము, బిటిపి చిన్నకృష్ణ తాళ్లకెర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పోస్టర్లు విడుదల చేసిన విద్యార్థి సంఘం నాయకులు



## రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

**పరిగి మేజర్ న్యూస్:** నంద్యాల నగరంలో జరుగు ఆగస్టు4,5,6 తేదీలలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు భగత్ పిలుపునిచ్చారు..పరిగి మండలం సేవామందిర్ లో మంగళవారం ప్రభుత్వ పాఠశాల బాలుర వసతి గృహంలో పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు భగత్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల నగరంలో జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19,20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాదయాత్రలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు నారా లోకేష్ గారు తక్షణమే అమలు చేయాలని అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూవ్ జిల్లా ఉపాధ్యక్షుడు భగత్ నాయకులు ఎస్ వేణు, కె గంగాధరి, పి శ్రీనాథ్, కె కిరణ్ కుమార్, ఆర్ పవన్, కె తిప్పే స్వామి, కె ప్రవీణ్ కుమార్, కె వివేకా నంద, ఎన్ బాలాజీ, జె శ్రీ హరి, భరత్, ఎన్ పవన్ కుమార్, ఇ రామ్ చరణ్, కె శివ శంకర్, పాల్గొన్నారు.



# ఎస్వీకళాశాలలో ఇగ్నిటీ 9.0 సృజన శిబిర్ యాత్ర

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో ఇగ్నిటీ 9.0 సృజన శిబిర్ యాత్రను మంగళవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న వినూత్న ఆలోచనలను వెలికితీయడానికి, విద్యార్థులకు స్టార్టప్ కల్చర్ ను పెంపొందించేందుకు ఒక ఉత్తమ పారిశ్రామిక పర్యావర ణాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈయాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీ ఎస్కెయూ సీఈవో డాక్టర్ సి.చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మార్చే దిశగా అనేక వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్న యస్వీ డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. విద్యార్థులు సొంత పరిశ్రమలను స్థాపించడానికి కావలసిన మెలుకువలను బోధించారు.ప్రాక్టికల్ నాలెడ్జ్, మార్కెట్ అవసరాలపై అవగాహన విద్యార్థులను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఈ సృజన శిబిర్ యాత్ర ఇగ్నిటీ 9.0 దోహద పడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసి ఎస్కెయు కోఆర్డినేటర్ జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి ప్రసాద్ ,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనాథ్, ఏఐసి కన్వీనర్ డా.యస్.రిజ్వానా బేగం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహాసభ పోస్టర్లను విడుదల చేసిన సిపిఐ నాయకులు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా ధర్మ వరంలో ఈనెల 31 ఆగస్టు 1న రెండు రోజులపాటు సిపిఐ మహాసభ కు సంబం ధించిన పోస్టర్ల ను మంగళవారం మండ ల కేంద్రంలోని మొరంపల్లి గ్రానైట్ పరిశ్రమల ఆవర ణంలో విడుదల చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ కుమార్, దాదా పీర్, బాలస్వామి, మండల కార్యదర్శి బాలచంద్ర, జిల్లా వ్యవసాయ సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై అలుపె రుగని పోరాటం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సిపిఐ ఉంద న్నారు. చిలమత్తూరు మండలం పలు సమ స్యలతో వెనుకబడిం దని ప్రజల బ్రతుకుతె రువు కోసం కర్ణాటక రాష్ట్రానికి తరలి వెళుతున్నారు. మండ ల ప్రజలకు ఉపాధి లేక కరువు కోరల్లో నలిగిపోతున్నారన్నారు. దీంతో రైతులు ప్రజలు నిత్యం వలస లు వెళ్లడం జరుగుతుందన్నారు. మండలం అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 31న, ఆగస్టు 1న ధర్మవరం పట్టణంలో జరుగు జిల్లా మహా సభలను కార్మిక, కర్షక, వ్యాపారులు, సిపిఐ శ్రేణులు మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రేణులు నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నాయకుడు దేవదాస్ వర్ధంతిని పురస్కరించుకుని అన్నదానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గా పని చేస్తున్న అనంతపురము రూరల్ మండలం సోములదొడ్డి గ్రామానికి చెందిన మంత్రి దేవదాస్ రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతర పోరాట క్రమంలో భాగంగా మంత్రి దేవదాస్ సోముల దొడ్డి హైవే పై రాస్తా రోకోలతో పాటు, ధర్నాలు చేసి జాతి కోసం జైలుకు వెళ్లారని కొనియాడారు. ఆయన ఎమ్మార్పీఎస్ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. మంత్రి దేవదాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాంకొండ,సూరి,గోపాల్, రామాంజీ, సీఎం నరసింహులు, జయప్ప, లింగమయ్య, సులోచన, రామ్మోహన్, సాయిలత,దేవదాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి.

**పుట్టపర్తి జిల్లా మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించడమే కాక, పాఠశాల అభివృద్ధి కి కూడా ఎంతో కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు మరువలేవని జగరాజుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బదిలీపై వెళుతున్న ఈశ్వర్ నారాయణరెడ్డి ,మనోహర్, ఉమాదేవి, వినోద్, బాబు, భక్తవత్సలం, బాబు లను పాఠశాల సిబ్బంది విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన కృషిని ఆయన వివరించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఈ పాఠశాలలో ఉన్నంతకాలం ప్రజలు విద్యార్థులు సహకరించడం వలన ఉన్నంతకాలం సంతోషంగా, గడిపామని, ఇక్కడ విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు తమకు ఎంతో సహకరించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగరాజుపల్లి పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో డైరెక్టర్ పి. శివప్ప కు ఘన సన్మానం.



**అగళి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తగా పనిచేస్తూ సేవలందించడం తో సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు,అగళి మండలం సీనియర్ పాత్రికేయులు పి. శివప్పకు సింగల్ విండో డైరెక్టర్ గా నియమించారు. ఈనేపథ్యంలో మంగళవారం కార్యాలయం నందు అన్ని పత్రికల విలేకరులు, టీడీపీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ పి.శివప్ప కు శాలువా కప్పి పూలమా లలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా విలేకరిగా పని చేశానని అదే విధంగా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా పని చేసి సేవలందించినందుకు డైరెక్టర్ పదవి వరించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భోజరాజు, నిజ లింగప్ప, రాజేష్,నవీన్, కామరాజు, హనుమంతరావు, తిమ్మరాజు, హనుమంత రాయుడు, చిరంజీవి,వసంత కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బందికి సన్మానం

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామ సచివాలయము నందు మంగళవారం సర్పంచ్ తలారి అరుణ నాగేష్, కార్యదర్శి అరుణ్ బాబు ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న సచివాలయ ఉద్యోగులను పూలమాలలతోనూ శాలువాలతోను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు గ్రామస్తులతోనూ సిబ్బందితోను ఉన్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సహజమని, సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి, ప్రజలతో మమేకమైకమైతే వారిని ప్రజలు ఎప్పటికీ మరువరనీ, సచివాలయాలకు వివిధ పనులపై ఎక్కువగా నిరక్షరాస్యులు వస్తూ ఉంటారని, ఓర్పు సహనంతో వారికి చేసే సహాయ సహకారాలు వారు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, సమాజం అభివృద్ధి చెందాలంటే దిశా నిర్దేశకులు ఉద్యోగస్తులేనని నాయకుడు తలారి నాగేష్, కార్యదర్శి అరుణ్ బాబు అన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగి శ్రీకాంత్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల అనుబంధాన్ని గుర్తుకు చేసుకొని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. కుటుంబ సభ్యులవలే కలిసిమెలిసి ఇలా విడిపోతున్నందుకు చాలా బాధగా ఉందని అన్నారు. అతడు మాట్లాడుతున్నంత సేపు ప్రతి ఒక్కరు కన్నీళ్లు పెట్టుకోవడం విశేషం. తాను కుటుంబ సభ్యుల వలే కలిసిమెలిసి ఇంతకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించామని గ్రామ పెద్దలు, సిబ్బంది, ప్రజలు సహాయ సహకారాలతోనే ఇలా విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసామని ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం కుమార్, భార్గవ్ నారాయణస్వామి, పద్మావతి, రజని, కోమలి తమ మనోగతాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జగదీశ్వర్ నాయుడు, రషీద్, ఉపేంద్ర గౌడ్, జిలాన్ భాష, మహేంద్ర, హనుమంత రెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### బూత్ ఇంచార్జ్ అబ్దుల్ రజాక్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రజా శ్రేయస్సు తమ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం 129 బూత్ ఇన్చార్జి అబ్దుల్ రజాక్ తెలిపారు. మంగళవారం కనేకల్ పట్టణంలోని ఆరవ వార్డు నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మొదటగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్, తల్లికి వందనం, దీపం పథకం, తదితర సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తోందన్నారు. అంతేకాకుండా రాబోవు రోజుల్లో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర వాటిని త్వరలోనే అమలు చేస్తుందని ప్రజలకు తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు అబ్దుల్ రజాక్, కాక్డి శర్మాస్, నూర్ మహమ్మద్, ఇతరులు పాల్గొన్నారు.

# కష్టపడిన కార్యకర్తలకే పదవులు

### అల్లాపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు శివారెడ్డి ప్రమాణ స్వీకారం

### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని అల్లా పల్లి ప్రాథమిక సహ కార సొసైటీ అధ్య క్షులుగా ఎన్నికైన బొల్లం శివారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమా నికి మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి హాజరైన సంద ర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లా డారు. మల్లాపల్లి ప్రాథ మిక సహకార సొసైటీ భవనం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమా వేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లా డుతూ ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా ఏటా రూ.13వేలు తల్లి ఖాతాలో జమ చేసే విధంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఒక గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారనీ కొనియాడారు.రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం కార్యక్ర మాలు అమలు చేస్తూ ప్రజలకు మంచి సుపరిపాలన అంది స్తున్నారని పేర్కొన్నారు. పోలవరం అమరావతి రాజధాని నిర్మాణాలు పూర్తి చేసి దేశంలోనే ఏపీ రోల్ మోడల్ గా అభివృద్ధిలో నిలు స్తుందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన 90% హామీలను నెరవేర్చామని తెలిపారు. పేదలకు కడుపునిండా మూడు పూటల అన్నం పెట్టా లని ఆలోచనతో రూ.5 కే అన్న క్యాంటీన్ ద్వారా భోజన సౌకర్యం కల్పిస్తోంద న్నారు. మిగిలిన హామీలను దశలవా రీగా అమలు చేస్తామ ని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 378 కోట్లతో పలు అభివృద్ధి కార్య క్రమాలు ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి నేతృ త్వంలో చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 26 కోట్లతో గ్రామాల్లో 600 సిసి రోడ్లు 400 గోకులం షెడ్లు నీటి తొట్టెలు పలు అభివృద్ధి కార్యక్ర మాలు అమలవు తున్నట్లు వెల్లడిం చారు. మా ఊపిరి ఉన్నంతవరకు పుట్టపర్తి ప్రజలకు సేవలందిస్తాం.

పుట్టపర్తి నియోజకవ ర్గంలో పల్లె కుటుం బంపై ఎంతో నమ్మకంతో విశ్వాసం ఉంచి నన్ను, మా కోడలు పల్లె సింధూర ను అత్యధిక సార్లు గెలిపించి ఈ ప్రాంత ప్రజల కోసం మా ఊపిరి ఉన్నంతవరకు సేవలు అందిస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి పదవులు ఇచ్చి పట్టం కడతామ న్నారు. పార్టీకి పనిచేయని వారిని పక్కన పెట్టి తీరు తామని మాజీ మంత్రి వెల్లడించారు. పార్టీకి పనిచేసిన కొల్లం శివారెడ్డికి అల్లాపల్లి సొసైటీ చైర్మన్ గా డి .నారాయణ , జగన్నాథం నారాయ ణ అలియాస్ బాలు ను సొసైటీ డైరెక్టర్లుగా నియమించినట్లు తెలిపారు. నూతన చైర్మన్ శివారెడ్డికి , డైరెక్టర్లు నారా యణ ,బాలుకు ఎమ్మె ల్యే బాల సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం వారి చేత అల్లాపల్లి సొసైటీ సీఈవో రామాంజనే యులు, ఓడి చెరువు ఏ డి సి సి బ్యాంకు వెంకట చలపతి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఓడి చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ , మండల టిడిపి కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, మాజీ జడ్పిటిసి రామలక్ష్మి, టిడిపి నాయకులు మాజీ కన్వీనర్ రాజారెడ్డి ,జయమ్మ , జాకీర్, జెరిపిటి అంజినప్ప ,నిజాంఖాన్, మల్లాపల్లి ఓబుల్ రెడ్డి, మండల టిడిపి తెలుగు అధ్యక్షురాలు సుభాషిని,భాగ్య జీవీ ఆదినారాయణ ,గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, కంచి సురేష్ ,కొత్తసుధాకర్ రెడ్డి ,గంట శ్రీనివాస్, జొలి బాబా, రామానాయుడు, సుధాకర్ కృష్ణమూర్తి హనుమంత రెడ్డి , కృష్ణారెడ్డి,ఎద్దుల నారాయణరెడ్డి , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం 10 లక్షల సంతకాల సేకరణ కార్యక్రమం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ అనంతపురం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను కాపాడాలని, అందరికీ నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేస్తూ "ప్రభుత్వ నిధులతో నడిచే విద్యను కాపాడండి" అనే నినాదంతో 10 లక్షల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించాం. శాస్త్రీయ, లౌకిక ప్రజాతంత్ర విద్యకై కృషి చేసిన ఈశ్వరచంద్ర విద్యాసాగర్ 134వ వర్ధంతి స్ఫూర్తితో జూలై 29న అనంతపురం లోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న పాత బస్సు స్టాప్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం మొదలైంది. మొదటిగా ఈశ్వరచంద్ర విద్యాసాగర్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించడం జరిగింది. అనంతరం ప్రముఖ మానవ హక్కుల నాయకులు చంద్రశేఖర్ గారు ముఖ్య ఉపన్యాసకులాగా హాజరై ప్రభుత్వాలు పాఠశాలల విలీనం పేరుతో వాటిని మూసివేసే ప్రయత్నం చేస్తున్నాయి.మరోవైపు ప్రైవేట్ స్కూల్స్ రోజురోజుకు పెరిగిపోతున్నాయి.ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరం అని విద్యా ప్రమాణలు దెబ్బతీస్తున్న ఎన్ ఈ పీ-2020 ను రద్దు చేయాలి అని చెప్పారు. మరొక ఉపన్యాసకులుగా హాజరైనా ఏ ఐ డీ ఎస్ ఓ జిల్లా నాయకులు సురేష్ గారు మాట్లాడుతూ. నాణ్యత మైన విద్య కోసం కృషి చేసిన ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వర్ధంతి రోజున (29/07/2020) న అశాస్త్రీయమైన, అప్రజాస్వామ్యమైన ఎన్ ఈ పీ-2020 పాలసీని తెలుసుకోవడం అనేది చాల ఘోరమైనది అని మండిపడ్డారు.ఎంతోమంది మహానుభావుల త్యాగాలతో, కృషి ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వ పాఠశాలలు ఏర్పడ్డాయి. వాటిని మరింత అభివృద్ధి చేసి ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు రకరకాల పేర్లతో వాటిని మూసివేయడం దుర్మార్గం. కాబట్టి, ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని ఈ స్కూల్స్ విలీనాన్ని ఆపాలని, ఉన్నతమైన విద్యను ఉచితంగా అందించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన 10 లక్షల సంతకాల సేకరణ కార్యక్రమం ఈరోజు నుంచి డిసెంబర్ 28 (AIDSO వ్యవస్థాపక రోజు) వరకు జరుగుతుంది. ఈ బ్రహ్మాండమైన కార్యక్రమంలో కుల,మత ప్రాంతాలకు అతీతంగా విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్, మహమ్మద్ నగర అధ్యక్షులు చరణ్ రాజ్, నగర కార్యదర్శి చరణ్ తేజ్, సహాయ కార్యదర్శి చంద్రిమ సభ్యులు శ్రావణి,రుద్రేష్, నాని, లక్షణ, బాబాఅలీ, భవ్య, మైత్రి, మహేశ్వరీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్పంచ్ మోనాలిసాకు ఘన సత్కారం

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** వజ్రకరూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మోనాలిసాను మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన షీరి ప్రజెంటేషన్ -2025 శిక్షణలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు సర్పంచ్ మనాలిసకు దక్కడం మండలానికి దక్కిన గొప్ప గౌరవంగా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మల్లెల జగదీష్, మండల పరిషత్ అధ్యక్షురాలు దేవి హర్షం వ్యక్తం చేశారు. అవార్డు పొందిన సర్పంచ్ మోనాలిసాను శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో దామోదర్ రెడ్డి, సర్పంచులు నంచర్ల ఇందిరమ్మ, కమలమ్మ, లక్ష్మయ్య, సురేంద్ర, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు శక్తి యాప్, ఈవ్ టీజింగ్,

# బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు..

**బుక్కపట్నం /పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని శక్తి బృందాలు పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళా విభాగం డీఎస్పీ ఎస్ ఆదినారాయణ పర్యవేక్షణలో మంగళవారం జిల్లాలో ఉన్న శక్తి బృందాలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. అత్యవసర సమయంలో మహిళలు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్న విషయాన్ని తెలియజేశారు. యాప్ ఉపయోగించే విధానం గురించి వివరించారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలు అక్కడక్కడ జరుగుతున్నాయని, ఇది చట్టవిరుద్ధమైనదని స్పష్టం చేశారు. బాల్య వివాహాల వల్ల బాలికలకు ఆరోగ్యపరంగా అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయన్నారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు సోషల్ మీడియా వాడకంపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 112 గుర్తుంచుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉన్నా, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకొని పోలీసులను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు.

## మున్సిపల్ కార్మికులపై దాడిని ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు పట్టణంలో జరిగిన మున్సిపల్ కార్మికుల పై దాడిని ఖండిస్తూ హిందూపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా పార్క్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించే నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము మాట్లాడుతూ నెల్లూరు పట్టణంలో మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని అలాగే సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికుల పోరాటం చేస్తున్న సమ్మెలో ఉన్న కార్మికులకు వ్యతిరేకంగా కొంతమంది పోటీ కార్మికులను తాత్కాలికంగా తీసుకువచ్చి పోటీగా పనిచేయడం ఎంతవరకు సమంజసం అని అక్కడున్న మునిసిపల్ కార్మికులు పనిని అడ్డుకోవడంతో పోలీసు అధికారులు మున్సిపల్ కార్మికులపై విరుచకపడి లాటి చార్జ్ చేయడం మహిళా కార్మికులపై దౌర్జన్యం చేస్తూ కార్మికులను కొట్టి గాయపరచడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతిపక్షంలో ఉండగా కార్మికులు పోరాటం చేసిన సమయంలో శివరాల దగ్గరకు వచ్చి మద్దతిచ్చి మీ సమస్యలన్నీ న్యాయమైనవి అని తెలియజేసి ఉపన్యాసాలు ఇచ్చి మా పార్టీ అధికారంలోకి వస్తే మీకు అండగా ఉంటామని మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్మికులు శాంతియుతంగా నిరసన చేస్తుంటే వారిపైన కక్ష తీర్చుకునే విధంగా ప్రవర్తించడం సిఐటియు ఆధ్వర్యంలో ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కార్మిక సమస్యలపై పునరాలోచన చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి జగదీష్, సహాయ కార్యదర్శి రామచంద్ర, కోశాధికారి ఆనందు, లీడర్స్ బాబయ్య, చంద్ర శంకర్, మూర్తి, మహిళా లీడర్స్ గంగ రత్నమ్మ, కవిత, మహేశ్వరమ్మ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం డిస్కవరీ వారి సహకారంతో ట్రాఫిక్ పోలీసుల కోసం హెల్మెట్ బ్యాంకు

### రాంగ్ పార్కింగ్ వాహనాల కోసం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన వెహికల్ వీల్ లాక్స్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురంలో నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలుపుకోండి ప్రజలకు అసౌకర్యం... వాహనాల రాకపోకలకు అడ్డంకులు కల్గిస్తే చట్టపరంగా ఫైన్స్ విధిస్తాం రహదారులపై అడ్డదిడ్డంగా పార్క్ చేసిన వాహనాల కోసం కొత్తగా " వెహికల్ వీల్ లాక్స్ " ఉపయోగిస్తున్నాం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి అనంతపురం డిస్కవరీ వారి సహకారంతో పోలీసు సిబ్బంది కోసం హెల్మెట్ బ్యాంకును మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభించిన జిల్లా ఎస్పీ, .జగదీష్ ఇందులో భాగంగా... ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బంది కోసం 40 హెల్మెట్లు, 14 వెహికల్ వీల్ లాక్ లను వితరణగా అందజేసిన అనంతపురం డిస్కవరీ నిర్వాహకులు అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ, అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకులను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఇదివరకే స్థానిక మహిళా పోలీసు స్టేషన్ మరియు త్రీటౌన్ పోలీసు స్టేషన్లలో వితరణగా హెల్మెట్ బ్యాంకుల ఏర్పాటుకు డిస్కవరీ అనంతపురం వారు ముందుకు రావడం ముదావహమని పేర్కొన్న జిల్లా ఎస్పీ. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో



హెల్మెట్ ధరింపు కీలకమని ఎన్ఫోర్స్మెంటు వర్క్ నిర్వహించే పోలీసులు ప్రజల్లో అవగాహన తెస్తున్నారని... పోలీసులు చేస్తున్న కృషికి స్వచ్ఛంధ సంస్థలు గుర్తించి వితరణగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. వీటితో పాటు కొత్తగా 14 వెహికల్ వీల్ లాక్స్ అందజేయడం జరిగింది. ప్రజలకు అసౌకర్యం కల్గించే విధంగాను మరియు వాహనాల రాకపోకలకు ఆటంకం కల్గించే కార్లు, తదితర నాలుగు చక్రాల వాహనాలపై ఈ లాక్స్ ను ఉపయోగించి ఫైన్స్ విధించనున్నారు ఈ కార్యక్రమంలో డిస్కవరీ అనంతపురం నిర్వాహకులు అనిల్ కుమార్, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూములు ఆక్రమించుకోవడానికి కులం అడ్డు రాదా?

### అడ్డగోలుగా దళితుల భూమి కబ్జా

### బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాయవాది శివరామకృష్ణ





**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ స్మృతి వనం నందు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ దళితుల భూములు ఆక్రమించుకోవడానికి కులం అడ్డూర్ రాధా అంటూ దళిత భూమి ఆక్రమణ దారులను నిలదీశారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కెంకెర గ్రామం దళిత లలితమ్మ కరియప్ప కు చందాల్సిన రెవిన్యూ గ్రామం హేమావతి సర్వే నంబర్ 29-2 నందు 4 ఎకరాల 42 సెంట్లు భూమి దివంగత రంగమ్మ పేరు మీద పూర్వీకుల కాలం నుండి పట్టా ఉండగా ఆమె వీలునామా లలితమ్మకు వారసత్వం పొందాల్సిన బాధితుల భూమిని ఇదే మండలం హాలుకూరు పంచాయితీ కాచికుంట గ్రామ అగ్ర కులస్తులు తిమ్మన్న కుమారుడు గిరీష్ అనేవారికి గత 13 సెప్టెంబర్ 2017 కాలం నాటి పట్టా మంజూరు అయినట్లు చూపిస్తున్న నక్కలు ద్వారా దళిత భూమిని ఆక్రమించుకున్నారని అది కేవలం వంశం పరంపరం పిత్రార్జితంగా లలితమ్మకు చెందాల్సిన భూమిని అగ్ర కులస్తులకు పట్టా రెవిన్యూ సిబ్బంది కుమ్మక్కై ఎలా ఇస్తారు అంటూ నిలదీశారు. బాధిత లలితమ్మ మాట్లాడుతూ పట్టాదారు దివంగత రంగమ్మ కుమారులు గానీ కుమార్తెలు గానీ ఎవరు లేరని, బతికినాన్నాళ్లు మా ఇంటిలో మనతో కలిసి జీవిత కాలం చెల్లిందని ఈ విషయంపై గ్రామస్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి చూసుకోవాలని సూచిస్తూ, మాకు చెందాల్సిన భూమిని ఆక్రమించుకున్నారని భావోద్వేగానికి లోనై దళిత నాయకులు మరియు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు శివరామకృష్ణ వారి నాయకులతో ఆవేదనతో విషయం తెలిపారు. ఈ విషయంపై గత నాలుగు సంవత్సరాల నుండి రెవిన్యూ కార్యాల యాల చుట్టూ తిరిగి ఎన్నిసార్లు అర్జీలు సమర్పించుకున్న అధికారులు స్పందించిన పాపాలా పోలేదు. అందుకు విసుగు చెంది ఈరోజు పత్రికా ప్రకటన ద్వారా విన్నవించుకుంటున్నామని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ వారి సహకారంతో దళితులకు న్యాయం చేసి తమ భూమిని మాకు అప్పజెప్పాలని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. దళిత భూముల ఆక్రమణదారులపై త్వరలోనే పెద్ద ఎత్తున కార్యాలయాలను ముట్టడిస్తామని బహుజన చైతన్య వేదిక హెచ్చరిస్తూ, దళితుల భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ ఏ నారాయణప్ప, బహుజన చైతన్య వేదిక నాయకులు జెకె నరసింహమూర్తి, పేలుగొండ ప్రసాద్, కెంచప్ప, ఉదుగురు శంకర్, మాజీ డీలర్ రామచంద్రప్ప, సురేష్, నిద్ర గట్ట మంజునాథ్, హనుమంతనపల్లి నాగరాజు, హాలుకూరు కరియప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను

# జయప్రదం చేయండి.. పిడిఎస్‌యు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:**

ఆగస్టు 4,5,6 తేదీల లో నంద్యాల జిల్లా కేంద్రం నందు పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయ ప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వా మ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ పిలుపునిచ్చారు. మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల లోని జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర శిక్షణలో రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరు కావడం హాజరవుతున్నారని ,ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాషాయి కరణ చేయడానికి సిద్ధమైం దని ఆరోపించారు. విదేశీ విశ్వ విద్యాలయం లను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీ లను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలల ను మూసివేసే జీవో 19,20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాద యాత్రలో విద్యారంగానికి ఇచ్చిన టువంటి హామీలు నారా లోకేష్ తక్షణమే అమలు చేయాలని అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు.

రాష్ట్రవ్యా ప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబ ర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జగదీష్, మండల నాయకులు అభిషేక్, బాబావలి పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఎస్సై ఆంజనేయులు నేడు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గుత్తి తాడిపత్రి జాతీయ రహదారిలో కేశేపల్లి గ్రామ కూడలి వద్ద ప్రమాదాలు తరచూ సంభవిస్తుండటంతో జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయించారు. అలాగే 44వ నెంబర్ జాతీయ రహదారిలో అనధికార యూటర్న్ ను మూసి వేయించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన సూచించారు.

## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి

### చెత్త వేసే విషయంలో ఘర్షణ , ఇద్దరికి గాయాలు



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చెత్త పడేసిన విషయంలో ఘర్షణ జరిగి పారిశుద్ధ కార్మికురాలపై దాడి చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎస్సీ కాలనీకి చెందిన పారిశుద్ధ కార్మికురాలు లక్ష్మీదేవి విధులలో భాగంగా ప్రతిరోజు ఇంటి పరిసరాల వద్ద ఉన్న చెత్తను తొలగిస్తూ చుట్టుపక్కన ప్రజలకు ఇళ్లల్లో ఉన్న చెత్త రోడ్డుమీద వేయకుండా సంచుల్లోనే ఉంచుకోవాలని పారిశుద్ధ కార్మికులు వచ్చినప్పుడు ఇవ్వాలని కాలనీ ప్రజలకు ప్రతిరోజు చెబుతూ వస్తున్నారు అని కాలనీ ప్రజలు తెలిపారు , కానీ ఇదే కాలనీలో ఉంటున్న సిద్ధిక్ అనే వ్యక్తి ప్రతిరోజు చెత్తను రోడ్డుమీద పడే వేస్తున్నారని ఎందుకు ప్రతిరోజు రోడ్డు మీద వేస్తున్నారని అతని ప్రశ్నించడంతో ఇరువురు వాదించుకోవడంతో ఘర్షణ చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీదేవి కుమారుడు నాగరాజు రావడంతో ఇరువురు ఘర్షణ పడ్డారు ఈ ఘర్షణలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి . పంచాయతీ కార్యాలయ సిబ్బంది సిబ్బందిపై దాడి చేయడం ఇంతవరకు సమంజసం అని కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పంచాయతీ కార్యాలయ సిబ్బంది చర్చించుకుంటున్నారు . ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారులు.



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీరామ్ స్టేషన్ ను తనిఖీ చేసి, కేసు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ కర్ణాటక ప్రాంతం సరిహద్దు కావడంతో కర్ణాటక అక్రమ మద్యం అమ్మకాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని అదేవిధంగా కల్లు దుకాణాలు, నాటు సారా దుకాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీరామ్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్, సబ్ ఇన్స్పెక్టర్ శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరం





**బిసి ,చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట.**

**బాలురుకంటే బాలికలే అన్ని రంగాల్లో రాణించేలా పోటీపడాలి.**

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. బుక్కపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో కలిసి మంత్రి సవిత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ ను పూర్తిగా గాలికి వదిలివేయడంతో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యకు అత్యంత పెద్దపీటవేశారని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలోనే కాకుండా ప్రభుత్వ వసతిగృహాల్లోన మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సాధించారన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం అధిక బడ్జెట్ కేటాయించి ఆ వర్గాలను ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పిస్తోందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో పోటీపడి రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యా తోనే ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని , ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో కంటే ఆంధ్రప్రదేశ్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అత్యధిక నిధులు పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సుమారు 8700 కోట్లు తల్లి ఖాతాలో ఈ నిధులు జమా చేసిందని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థులకు వెల్లడించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడాలని బాలికలు అత్యంత ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. రాష్ట్రంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. బుక్కపట్నం మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ తరపున ప్రభుత్వ బిసి వసతి గృహాన్ని మంజూరు చేయాలని అంతేగాకుండా మహాత్మా గాంధీ పూలే వసతి గృహాన్ని నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రత్యేకంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. ప్రభుత్వం తరపున ముక్కు పట్నంలో బాలికల వసతి గృహాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి సవిత హామీ ఇచ్చారు అంతేకాకుండా మహాత్మా జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజరైలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిన సమస్యలను తప్పకుండా నెరవేరుస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న హిందూపురం చెందిన పాత్రికేయుడు రాజగోపాల్ కు ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయల సంక్షేమ నిధుల నుంచి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి సవిత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా సత్య సాయి జిల్లాకు చెందిన ఆ సంఘం ప్రతినిధులు పుల్లయ్య బాబు ఆధ్వర్యంలో ఆర్థిక చెక్కును అందజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రాజేంద్ర రెడ్డి, మండల ప్రభుత్వ బీసీ వార్డెన్ లలిత, టిడిపి మండల కన్వీనర్ మల్లి రెడ్డి , టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ, బుక్కపట్నం టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ , సుబ్రమణ్యం, గంగాధర్ ,బాలు, యశోద రాయుడు, మంజునాథ్, సాయికుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు కేసుతో వేధించారని వడ్డెర యువకుడు ఆత్మహత్య...

**ఎస్ఐను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి..**

**వడ్డెర నాయకుల డిమాండ్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్: తప్పుడు కేసుతో వేధించారని వడ్డెర యువకుడు, టీడీపీ కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నారని, ఇందుకు బాధ్యుల్కైన ఎస్ఐను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వడ్డెర నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని వడ్డెర సంఘం జిల్లా కార్యాలయంలో వడ్డెర సంఘం, సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వడ్డే సిమెంట్ పోలన్న, ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు కుంచుపు వెంకటేష్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలుపుల మండలం పులిగుండ్లపల్లి పంచాయతీ రాజనాలపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వడ్డే వల్లెపు నవీన్ కుమార్‌పై నిన్నటి రోజున తప్పుడు దొంగతన ఆరోపణలతో పోలీసుల చేతుల్లో శారీరక, మానసిక హింసకు గురై చివరకు ఆత్మహత్య చేసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. నవీన్ తండ్రి గతంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన కారణంగా కక్షపూరితంగా వ్యవహరించారని, పోలీస్ స్టేషన్‌లో హింసించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో మానసికంగా విసిగిపోయి నవీన్ వీడియో మేసేజ్ రికార్డ్ చేసి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణమైన సుగుణమ్మ, నర సింహారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డిలపై విచారణ జరిపి, అలాగే ఎస్ఐను వెంటనే సస్పెండ్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని, సత్యసాయి జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సిఐ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి వడ్డెర సంఘాలు అండగా నిలుస్తాయని స్పష్టం చేశారు. సమావేశంలో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా ప్రీమియం చెల్లించిన రైతులకే పరిహారం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతులు సాగు చేసిన పంటలకు బీమా ప్రీమియం చెల్లిస్తేనే.. నష్టపరిహారం అందుతుందని... ప్రతి రైతు తప్పనిసరిగా ఈనెల 31 లోపు భీమ ప్రీమియంను చెల్లించాలని ఏఈఓ మురళీకృష్ణ రైతులకు సూచించారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు, జంగాలపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో ఏ. వెంకట్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ మురళి కృష్ణ మాట్లాడుతూ రైతులు తమ భూముల్లో భూసార పరీక్షల ఆధారంగానే పంటలకు రసాయన మందులు ఆడాలని సూచించారు. ప్రతి రైతు మూడు సంవత్సరాలకు ఒకసారి పంటల సాగు చేసుకోవాలని తెలిపారు. రైతులు 31 వ తేది లోపు ప్రధాన మంత్రి ఫసల్ భీమా కోసం పంటలు సాగు చేసిన ప్రతి రైతు మీ పంట ఆధారంగా ప్రీమియం చెల్లించాలని సూచించారు. ఉద్యాన విస్తరణ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం సబ్సిడితో అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఇఓలు నవనీత ,జడ్. బి యన్.ఎఫ్ , టీడీపీ నాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కెజిబివి పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించండి..సిపిఐ

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ.. పుట్లూరు మండలంలో వర్షాలు లేక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి కష్టాలు ఏర్పడ్డాయని తెలియజేశారు. అందులో భాగంగా పుట్లూరు కెజిబివి పాఠశాలలో రెండు వారాలుగా నీటి సమస్య వచ్చిందని తెలిపారు. దీంతో విద్యార్థులకు తాగునీటితో పాటు వారి అవసరాలకు నీరు లేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ ని తాము సంప్రదించగా కెజిబివిలో నీటి సమస్య ఉండటంతో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా జరుగుతున్నట్లు తెలియజేశారు. నీటి సమస్యలు పరిష్కారం కోసం కెజిబివి విద్యార్థినీలతో పాటు వారి తల్లిదండ్రులతో కలిసి ఎంపీడీఓ కు విన్నవించామని తెలియజేశారు. ఈ కార్యక్లమంలో సిపిఐ నాయకులు పెద్దిరాజు, బాలు, దావీదు, బాల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి

### తహశీల్దార్, విజయ కుమారి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రెవెన్యూ ,వ్యవసాయ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని త హసిల్దార్ విజయ్ కుమారి సూచించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ,రెవెన్యూ సిబ్బందికి పంటను నమోదు కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ విజయ కుమారి మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో సమస్యలు లేకుండా పంట నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య, ఏఈఓలు, వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐని మర్యాద పూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** గాండ్లపెంట మండల ఎస్సైగా రవికుమార్ మంగళవారం పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై రవికుమార్ ను పోలీస్ స్టేషన్ నందు మండల తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కి పూల మాలలు వేసి, దుశ్యాలువతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ నరసారెడ్డి, అక్రం భాష, దోనికొండ ఆనంద్, సూర్య శేఖర్ రెడ్డి, బుసన గారి, బోర్ వెల్స్ రవి, యూనస్, ఆదిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ రెడ్డినాయక్, మాజీ కో ఆప్షన్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొరసనపల్లి పంచాయతీలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు అధ్యక్షతన మొరసన పల్లి పంచాయతీ దోరణాలపల్లి గ్రామంలో మంగళవారం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోరుకునేది టిడిపి ప్రభుత్వమే అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యత తీసుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నారని అందులో భాగంగానే తాగునీరు, రోడ్డు సౌకర్యం, మౌలిక వసతులు కల్పన, కోసం విశేషంగా కృషి చేస్తున్నారని వివరించారు. పథకాలు ఏవైనా అందకపోతే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే



సంక్షేమ పథకాలు వర్తింప చేయడానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారం తో మంజూరు చేస్తామని ప్రజలతో పేర్కొన్నట్లు ఆయన వివరించారు. మీకోసమే.. మీ ప్రభుత్వం పనిచేస్తుందని.. నిత్యం మీకు అందుబాటులో ఉంటానని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని మండల కన్వీనర్ తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయండి

### సిపిఐ మండల కార్యదర్శి రవీంద్ర



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఈనెల 31వ తేదీన కందుకూరు గ్రామంలో జరిగే సిపిఐ నియోజక వర్గ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రవీంద్ర అన్నారు . ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం లోని అనంతపురం రూరల్, ఆత్మకూరు , రాప్తాడు మండలాలకు ఈ మహాసభల్లో కమిటీలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి జాఫర్ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరవుతారని ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున సిపిఐ నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని తెలిపారు.

## 4 వ.పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ జగదీష్ వాహన తనిఖీలు.



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ .జగదీష్ , ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సాయంత్రం నుండీ విజిబుల్ పోలీసింగ్ చేపట్టి వాహనాల తనిఖీలు నిర్వహించిన ఆయా పోలీసులు ఆటోల ఓవర్లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, తదితరాలపై చర్యలు తీసుకున్న పోలీసులు ... ఉల్లంఘనదారులకు జరిమానా విధింపు మరియు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ విజిబుల్ పోలీసింగ్, నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ నిఘా అంతేకాకుండా గ్రామ సభలు నార్వహించి సైబర్ నేరాలు, గంజాయి అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగి ఉండాలని... ఇలా పలు విషయాలపై అవగాహన చేశారు.

### అనంతపురం ఈగల్ సెల్ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలోని ఎస్ ఎస్ బి ఎన్, జూనియర్ కాలేజ్ విద్యార్థుల కోసం గంజాయి మత్తుపదార్థాల గురించి అవగాహన




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ఈ కార్యక్రమంలో మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, న్యాయపరమైన శిక్షలు మరియు యువతపై పడే ప్రభావాల గురించి వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించబడింది. డ్రగ్స్ ఒద్దు బ్రో" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నాటేందుకు చర్యలు తీసుకున్నాం. మత్తుపదార్థాల నుండి యువతను దూరంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చాం. ఈ సందర్భంగా విద్యార్థులకు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించిన వివరాలు కూడా ఇవ్వబడినాయి, ఎవరైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఇవ్వాలనుకున్నా ఈ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేయబడింది.

## యువకుడు మృతి



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనే పులిగుండ్లపల్లి సర్పం చ్ సుగుణమ్మ రాజనాలపల్లి లోని స్వగృహం నందు నిద్రిస్తుండగా మెడలో ఐదు తులాల బంగా రు గొలుసు అదే గ్రామం చెందిన యువకుడు నవీన్ దాడి చేసి గొలుసు అపహ రిస్తున్నట్లు సుగుణమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. ఆ వ్యక్తి మనస్థాపానికిగురై మంగళవారం ఉదయం బహిర్భూ మికి వెళ్లి శవమై కనిపించాడు. విషయం తెలుసు కున్న తలుపుల పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలిం చారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు... అనుమానం ఉన్న వ్యక్తులపై ఫిర్యాదు చేయగా.. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## తప్పుడు హామీల పాలనను తరిమికొట్టండి

### రూపాయి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తప్పుడు హామీల పాలనను తరిమికొట్టండి అని రూపాయి డాక్టర్ చామల అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తాడిపత్రి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం రికాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రస్తుత ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్న విధానం, అమలు చేస్తున్న పథకాలు వంటి వివరాలను వారితో అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీ కులం మతం వంటి వివక్షతలను చూడకుండా పథకాలను అమలు చేసిన విధానాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పెదపపూర్ మండల వైసీపీ నాయకుడు గుత్తి వెంకట రాఘవ రెడ్డి, గజ్జల నరేష్ అలియాస్ భయంకర్ లతో పాటు పలువురు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 14,84,931 రూపాయల సియంఆర్ ఎఫ్ చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషకరమని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పలువురు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పి-4 కార్యక్రమం నిర్బంధం చేస్తే బహిష్కరిస్తాం..

**యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

జిరో పావర్టీ (పి-4) కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకోవాలంటూ విద్యాశాఖ అధికారులు నిర్బంధం చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య ప్రకటించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన పేరుతో ముఖ్యమంత్రి ప్రారంభించిన పి-4 కార్యక్రమంలో సంపన్నులు ముందుకు వచ్చి పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని, అయితే ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమానికి పెద్దగా స్పందన రాకపోవడంతో ఇప్పుడు ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై నెడుతున్నారని వారు పేర్కొన్నారు. పి-4 విధానంలో భాగంగా ప్రతి ప్రధానోపాధ్యాయుడు కనీసం 5 కుటుంబాలను, ఉపాధ్యాయులు 2 కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకుని ఆన్లైన్ రిజిష్టర్ చేయాలని విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు లింక్ లు పంపి రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని పదేపదే ఒత్తిడి చేయడం, పి-4 రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలంటూ ఉపాధ్యాయులకు తాకిదులు ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచినా ఇప్పటివరకు ఒక్క డిఏ కూడా మంజూరు చేయలేదు. 12వ పిఆర్సి కమీషనర్ను నియమించలేదు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 20వేల కోట్ల బకాయిలు చెల్లించేందుకు రూట్ మ్యాప్ ప్రకటించలేదు. కనీసం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై సంఘాలతో చర్చించింది లేదు. ఇటీవల బదిలీలలో సర్దుబాటుకు గురై దాదాపు 2 నెలలుగా జీతాలు పొందలేకపోతున్న ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించిందిలేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు ముందుగా పేద కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలవాలని, ఆ తర్వాత మాత్రమే క్రిందిస్థాయి ఉద్యోగులను అడగాలని, కాని ఇప్పటి వరకు ఏ ఒక్కరూ ఏ ఒక్క కుటుంబాన్ని దత్తత తీసుకున్న దాఖలాలు కనబడడం లేదని, కాని ఉద్యోగులను, ఉపాధ్యాయులను పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని ప్రభుత్వం నిర్బంధించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పిలుపు ఇచ్చినా ఇవ్వకపోయినా ఉపాధ్యాయుల్లో అనేకమంది పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారని, ఉపాధ్యాయ సంఘాలు కూడా వరదలు, అగ్ని ప్రమాదాలు, కోవిడ్ వంటి వివిధ సందర్భాల్లో ప్రజలకు ప్రభుత్వంకంటే ఎక్కువ సహకారం అందించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేసారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎవరైనా స్వచ్ఛందంగా పి-4 కార్యక్రమంలో భాగస్వాములైతే హర్షిస్తామని అంతే తప్ప విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ ఒత్తిడి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అయినా ఉపాధ్యాయులపై నిర్బంధం చేస్తే పి-4 కార్యక్రమాన్ని బహిష్కరించాలంటూ పిలుపు ఇవ్వడానికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు. అలాగే నగరపాలక సంస్థలోని క్లస్టర్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఎస్ జి టి ఉర్దూ ఉపాధ్యాయులను అబ్దుల్ కలాం ఉర్దూ ఉన్నత పాఠశాలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు కోటేశ్వరప్ప నాయకులు శ్రీనివాసులు ముసలప్ప పవన్ కుమార్ డీకే నారాయణ రమేష్ మహమ్మద్ గౌస్ సిద్దన్న షాహిదా సాజిద అయాజ్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
**పాత్రికేయునికి ఆర్థిక సహాయం**




బుక్కపట్నం మేజర్ న్యూస్ జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బీసీ సాంఘిక సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బుక్కపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు రాజగోపాల్ కు ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధి నుండి మంజూరు చేసిన చెక్కును మంత్రి, ఎమ్మెల్యేల చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధి నుండి 30 వేల రూపాయల మొత్తాన్ని అనారోగ్యంతో బాధపడుతున్న రాజగోపాల్కు అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే అత్యంత బలమైన జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యూజేనే అని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.పుల్లయ్య, డి.బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మురళి, హిందూపురం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర, రాజగోపాల్, హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, సీనియర్ పాత్రికేయులు వంశీకృష్ణ, శ్రీరాములు, ప్రశాంత్, మారుతి, గణేష్, సాయి కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై పోలీసుల అవగాహన కార్యక్రమం

తాడిపత్రి, మేజర్ న్యూస్: డ్రగ్స్ తీసుకోవడం వల్ల వచ్చే నష్టాలను ఎక్సేంజ్ పోలీసులు విద్యార్థులకు వివరించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎక్సేంజ్ సీఐ గద్దం నాయుడు తన సిబ్బందితో కలిసి మంగళవారం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు డ్రగ్స్ తీసుకోవడం వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు.



# అనంతపురం బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదం.

**లారీలు నుజ్జు నుజ్జు.**
**ట్రాఫిక్ పోలీసుల కేసు నమోదు విచారణ.**



**అనంతపురం మేజర్ న్యూస్ క్రైమ్** అనంతపురం నగర శివారులోని కళ్యాణ్ దుర్గం బైపాస్ వద్ద హైదరాబాదు బెంగళూరు హైవే పై ముందువైపు వెళుతున్న లారీని వెనకవైపు వస్తున్న లారీ వేగంగా ఢీకొట్టడంతో లారీ ముందు భాగం నుజ్జునుజ్జయింది. అందులో ఉన్న డ్రైవర్ క్లీనర్ ఇరుక్కుపోయారు. స్థానికంగా ఉన్నవారు కాపాడే ప్రయత్నం చేశారు. ట్రాఫిక్ ఒకసారిగా కిలోమీటర్ల మేర ఆగిపోయింది. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేసి డ్రైవర్ను క్లీనర్ను బయటకు తీసే ప్రయత్నాలు చేపట్టారు పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు.

## రైతులు పంటల వివరాలు

## ఈ పంటలో నమోదు చేయించుకోవాలి

**గడేకల్, ఎన్ తిమ్మాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది**

విడపనకల్, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పలు రకాల పంటల వివరాలను ఈ పంటల్లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని గడేకల్, ఎన్ తిమ్మాపురం గ్రామాల్లో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు సాగు చేస్తున్న పంటలకు బీమా ప్రీమియంను ఈ నెల 31లోపు చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు తాము సాగు చేసిన పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని, లేదంటే ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతారని గుర్తు చేశారు. ఈ పంట నమోదు మొదలైందని, ఖరీఫ్ లో సాగైన పంటల వివరాలను రైతులు తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కైలాష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది విజయ్, లక్ష్మన్న, గ్రామ రైతులు శ్రీనివాసులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సారథ్యం అనే చైతన్య కార్యక్రమంతో భాజాపా బలోపేతం

**భాజాపా మహిళా మోర్చా ప్రతినిధి దగ్గుపాటి సౌభాగ్య**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సారథ్యం అనే చైతన్య కార్యక్రమం భాజపా బలోపేతానికి మార్గదర్శకమని భాజాపా జిల్లా మహిళా మోర్చా ప్రతినిధి దగ్గుపాటి సౌభాగ్య అన్నారు. మంగళవారం దగ్గుపాటి సౌభాగ్య విలేకరులతో మాట్లాడారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నేడు అనంత జిల్లా పర్యటనకు వస్తున్నారని, ఉరవకొండ నియోజకవర్గం నుంచి మహిళా మోర్చా తరపున ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేసేందుకు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని దగ్గుబాటి సౌభాగ్య పిలుపునిచ్చారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

## అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- కౌన్సిలర్ విజయ్ కుమార్**

**- 33 వార్డులో "సుపరిపాలనలో తొలి అడుగు"**



తాడిపత్రి, మేజర్ న్యూస్:రాష్ట్ర అభివృద్ధితోపాటు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ విజయకుమార్ సూచించారు. శాసనసభ్యులు జె.సి.అస్మిత్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జె. సి.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా స్థానిక నందలపాడు లోని సన్యాసి మఠం 33వ వార్డులో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ప్రతి ఒక్కరికి తల్లికి వందనం గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ, పెన్షన్లు పంపిణీ అడిగి తెలుసుకున్నారు. అలాగే వార్డులో ఏమన్నా డ్రైనేజీ సమస్య ఉందా, మంచి నీళ్లు బాగా వస్తున్నాయా, చెత్త బండి ప్రతి రోజు వస్తుందా అంటూ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ వార్డ్ లో పర్యటించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయకుమార్, గూడా రంగనాథ్ రెడ్డి, పావురాల శీనా,చిట్టి బాబు, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి, మధు, పుల్లయ్య, సూరి, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగింది.